ప్రజాశక్తి

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 1

అనంతపురం శ్రీ సత్యసాయి





'సూపర్ హిట్' లక్ష్యం..!



బహిరంగ సభ ఏర్పాట్లను మ్యాప్ ద్వారా పరిశీలిస్తున్న మంత్రులు, అధికారులు

- బహిరంగ సభ ఏర్పాట్లలో నేతలు, అధికారుల తలమునకలు
- భారీగా జనసమీకరణకు కసరత్తు
- జాతీయ రహదారిని మళ్లిస్తూ ఆదేశాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసామని చెబుతూ అనంతపురం నగరంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' అనే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈనెల 10వ తేదీన అనంతపురం నగరం శ్రీనగర్ కాలనీ సమీపంలో భారీ బహిరంగ సభ జరగనుంది. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో పాటు టిడిపి, బిజెపి, జనసేన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు హాజరుకానున్నారు. పెద్దఎత్తున నేతలు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జనసమీకరణ కూడా భారీగా చేసే విధంగా కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు పెద్దఎత్తున అనంతపురం విచ్చేసి ఇక్కడే మకాం వేసి ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతోపాటు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, రవాణ శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఇతర నేతలు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ సభను భారీ ఎత్తున విజయవంతం చేసేందుకు అందరినీ సన్నద్ధం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో జరుగుతున్నందున ఆయా నియోజకవర్గాల్లో నుంచి జనసమీకరణపైనా జిల్లా నాయకులు దృష్టి సారించియున్నారు.

జాతీయ రహదారీ మళ్లింపు

సూపర్ హిట్ కార్యక్రమం జరిగే రోజు ఏకంగా జాతీయ రహదారి 44ను మళ్లిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారి 44 ఆనుకుని సభ ప్రాంగణం ఉండటంతో నాయకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఏకంగా జాతీయ రహదారి 44 వైపు వాహనాలు రాకుండా దారి మళ్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెపు వెళ్లే వాహనాలు వడియంపేట నుంచి నాయనపల్లి క్రాస్ మీదుగా బత్తలపల్లి నుంచి ధర్మవరం మీదుగా ఎన్‌ఎస్‌గేటు వద్ద తిరిగి ఎన్‌హెచ్44 ఎక్కాలని సూచిస్తున్నారు. అటు బెంగళూరు నుంచి వచ్చే వాహనాలు కూడా ఇదే మార్గంలో వెళ్లాలని సూచించారు. తిరుపతి వెళ్లే వాహనాలు ఇదే మార్గంలోని ఇక బళ్లారి నుంచి బెంగళూరు వెళ్లాల్సి వారు అటు తుముకురు నుంచి వెళ్లాలని సూచించారు. ఇలా జాతీయ రహదారులను దారిమళ్లించారు.

చరిత్రలో నిలిచేలా 'సూపర్‌హిట్' సభ

కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు

5లో



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లు

ఆటో, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

మహిళలకు ఉచిత బస్సు పాస్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో పెడపల్లి బాబా అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే ఇదే సమయంలో ఆటో, క్యాబ్, టాటా ఏస్ వాహనాలను నడుపుకుంటూ జీవిస్తున్న కార్మికుల సంక్షేమం కూడా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. కార్మికుల కుటుంబాలు నష్టపోకుండా ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 25 వేలు చొప్పున వాహన మిత్ర ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని, అవినీతి నిలయంగా మారిన ఏ. టి. సి. సెంటర్లను రద్దు చేయాలని, డ్రైవర్లను జైలు పాలు చేసే ప్రమాదకర హిట్ అండ్ రన్ చట్టంలోని సెక్షన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది కార్మికులు రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అలాంటి వారిపై పెట్రోలు, డీజిల్ రేట్లు పెంచడం, ఇన్సూరెన్స్ ప్రీమియం రేట్లు పెంచడం, ఆర్టిఏ చలానాలు, జరిమానాలు విధిస్తూ డ్రైవర్ల నడ్డి విరుస్తున్నారన్నారు. ఆటో కార్మికులు ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం, ఏటీసీ సెంటర్ల

మిగతా 3లో

యూరియా కొరత రాకుండా చర్యలు

గుంతకల్లు రూరల్ : రైతులకు యూరియాతోపాటు, ఇతర ఎరువులు కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ అధికారిణి లీనావసుంధర తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బోరుబావల కింద 319 ఎకరాలలో వరి సాగైందన్నారు. మొక్కజొన్న కూడా మండల పరిధిలో విస్తారంగా సాఉందన్నారు. ఈ నేపథ్యంలో 107.1 టన్నుల యూరియాను దిగుమతి చేసుకోనున్నట్లు తెలిపారు. రైతులు ఉపయోగించే యూరియా మూడు దఫాలుగా మొక్కజొన్నకు హెక్టార్‌కు 367 కిలోలు, వరికి 250 కిలోలు, పత్తికి నూరు కిలోలు మాత్రమే వినియోగించాలన్నారు. ఈ మేరకే దిగుమతులకు సిఫార్సు చేశామన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అనంతపురం బళ్లారి బైపాస్‌లోని ఆర్ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, గ్లోబల్ ఫిజియోథెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చార్లీ డేనియల్ తెలిపారు. ఈ సందర్భంగా 50 మందికి ఆరోగ్య పరీక్షలు చేశామన్నారు. తర్వాత ర్యాలీ నిర్వహించిన ఫిజియోథెరపీపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్లోబల్ ఫిజియోథెరపీ క్లినిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

అనంతపురం సిటీ : బిసిలకు చట్టసభలతోపాటు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, ప్రయివేట్, కార్పొరేట్ రంగాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి 44 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు (ఆర్‌పిఎస్) పోతుల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సామాజిక న్యాయ పునాదులపై నిర్మితమైన టిడిపి బిసిలపై నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 44 శాతం రిజర్వేషన్లు బిసిలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో కల్పించాలనే ఆశయం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. వీటితోపాటు అనేక సమస్యలపై రాష్ట్ర క్యాబినెట్, అసెంబ్లీలోను ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్ ప్రవేశ పెట్టడానికి మీరు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

సిఎం సభపై సమీక్ష

నార్పల : ఈనెల 10వతేదీన అనంతపురంలో నిర్వహించనున్న సిఎం సభపై సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎంపిడిఒ మమతాదేవి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో మండలంలోని గ్రామాల వారీగా రూట్ బస్సులు, గ్రామాల వారీగా సిబ్బంది ఏర్పాటు పబ్లిక్ మొబలైజేషన్, అన్ని విషయాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అరుణకుమారి డిప్యూటీ, ఎంపిడిఒ శైలజారాణి, ఎపిఎం తిప్పమ్మ, ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్ రామారావు, వ్యవసాయ అధికారి చెన్న వీరాస్వామి, పంచాయితీ కార్యదర్శులు, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

యల్లనూరు : మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజామణి, మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహలు చేయడం వల్ల బాలికలకు అనేక దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21ఏళ్ల నిండాకే వివాహాలు చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాల్య వివాహాలను ప్రోత్సాహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన చంద్రబాబు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో గత ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల మేనిఫెస్టోను సిఐటియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాశ్వత ఉద్యోగులు తగ్గిపోతున్నారన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోగా సమాన పనికి సమాన వేతనం ఏనాడో మర్చిపోయారన్నారు. యూనివర్సిటీలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఆప్కాస్‌గా ఉన్న కార్మికుల్ని థర్డ్ పార్టీ కాంట్రాక్టుగా మార్చి తమ పార్టీ కార్యకర్తలకు ఉపాధి కల్పించారన్నారు. కార్మికులు, చిరుద్యోగులకు సంక్షేమ పథకాల అమలు చేయకపోగా, ఉన్న పథకాలను తొలగించారన్నారు. అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతోపాటు చిన్నపాటి ఉద్యోగులకు సైతం సంక్షేమ పథకాల తొలగించడం దారుణమన్నారు. ఉచిత బస్సు పథకం అమలులో సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఆటో కార్మికులు వీధినపడే పరిస్థితి వచ్చిందన్నారు. పెట్రో పెరుగుదల నియంత్రణ చేస్తామని హామీ అమలు కాలేదన్నారు. ప్రతి ఆటో కార్మికుడికీ ఏడాదికి ఇస్తామన్న రూ.15వేలు నేటికీ ఇవ్వలేదన్నారు. చేనేత కార్మికులను గాలికి వదిలేశారన్నారు. అంగన్వాడీ, ఆశావర్కర్లు, స్వచ్ఛభారత్ కార్మికులు, తాగునీటి సరఫరా వర్కర్లు, హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు, నిర్మాణరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మరోవైపు ఉపాధి కూలీలకు మూడు నెలలు బకాయి బిల్లులు చెల్లించలేదన్నారు. కొత్త పరిశ్రమలు, స్థానికులకు ఉపాధి, నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకూ రూ.1500 ఎక్కడ? అని ప్రశ్నించారు.



మేనిఫెస్టో పోస్టర్లను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

సూపర్ హిట్ సభ పెట్టేందుకు సిగ్గు లేదా..?

అన్నివర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన సీఎం చంద్రబాబు అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ సభ పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఏం ఘనకార్యం చేశారని విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇది అసలు పార్టీ సభ లేక ప్రభుత్వ కార్యక్రమమా అనేది స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి నాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ నారాయణ, ముత్తుజ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేద్దాం

కక్కలపల్లి పంచాయతీ అధ్యక్షుడు నల్లాని రంగనాయకులు

ప్రజాశక్తి-అనంతపురం



అనంతపురంలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న 'సూపర్ సిక్స్' సభను సూపర్ హిట్ చేద్దామని కక్కలపల్లి కాలనీ గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు నల్లాని రంగనాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా పరిటాల కుటుంబం ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ముఖ్యంగా చంద్రబాబు నాయకత్వంలో క్షేత్రస్థాయిలో పంచాయతీల అభివృద్ధి, సంక్షేమాన్ని రెండుకళ్లలా భావించి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, యువనేత పరిటాల శ్రీరామ్, సిద్ధార్థ నాయకత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో ఎన్నడూ లేని విధంగా సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు సంక్షేమం అందుతున్నట్లు తెలిపారు. కావున భారీగా తరలివచ్చి సూపర్ సిక్స్ విజయవంతం సభను సూపర్ హిట్ చేద్దామని పిలుపునిచ్చారు.

పెయింటర్ శ్రీనివాసులు సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న, సిపిఎం, ప్రజా, దళిసంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

దివంగత పెయింటర్ శ్రీనివాసులు సేవలు మరువలేనివి సిపిఎం, దళిత సంఘాల నాయకులు కొనియాడారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దివంగత కామ్రేడ్ పెయింటర్ శ్రీనివాసులు వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు స్వామిదాసు, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, దళిత సంఘం నాయకులు జిన్నే మస్తాన్, ఆదినారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ పెయింటర్ శ్రీనివాసులు లేని లోటు సిపిఎం, దళిత ప్రజాసంఘాలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు షబ్బీర్, షాషా, బాషా, జాకీర్, తిమ్మప్ప, ఉలిగప్ప, రాము, జిఎన్ మోహన్, డేనియల్, జాషువా, రంగనాయకులు, మక్బూల్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

'కాలవ'ను కలిసిన వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్‌పర్సన్

అనంతపురం : విప్ కాలవ శ్రీనివాసులును సోమవారం అనంతపురంలోని నివాసంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ స్వప్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తమకు అప్పగించిన బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని హోటల్ అధినేత రాజు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



కాలవ శ్రీనివాసులును సన్మానిస్తున్న స్వప్న

టిడిపి బలాన్ని మరోసారి నిరూపిద్దాం

ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

ఈనెల 10న అనంతపురంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' విజయోత్సవ సభకు భారీగా తరలివచ్చి టిడిపి బలాన్ని మరోసారి నిరూపిద్దామని రాప్తాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పరిటాల సునీత, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఏ మండలం నుంచి ఎంత మంది వస్తారు.. ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారు.. వాహన, భోజన సౌకర్యం, తదితర వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుడూ రాప్తాడు నియోజకవర్గం నుంచి 50 వేల మందికి తగ్గకుండా జనం వస్తారనే అంచనా ఉందని, అంతకు మించి సభకు హాజరై దిగ్విజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పరిటాల సునీత మాట్లాడుతూ మనం అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉందో అంతా చూశారన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో శ్రమించి.. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ చేశారన్నారు. అయితే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నా.. అది ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. వైసీపీ నాయకుల ఇళ్లలో కూడా పథకాలు తీసుకుంటున్నారని.. కానీ వాటిపై దుష్ప్రచారం మాత్రం ఆగడం లేదన్నారు. ఇక నుంచి అలాంటి వాటికి గట్టిగా సమాధానం చెప్పాలని.. ఈనెల 10న జరగబోయే సూపర్ సిక్స్ సభ నుంచి అది మొదలు కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

సిఎం సభను జయప్రదం చేద్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి తాడిపత్రి

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనంతపురంలో తలపెట్టిన 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' విజయోత్సవ సభను సూపర్‌హిట్ చేద్దామని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జెసి స్వగృహంలో నియోజకవర్గంలోని నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ఏరాసు ప్రతాప్‌రెడ్డి హాజరై టిడిపి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఒక బస్సు బయలుదేరే విధంగా స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. తాడిపత్రి నుంచి దాదాపు 25,000 మంది జన సమీకరణ చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి, పక్కన అమర్నాథ్‌రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి

'స్మార్ట్' కార్డుతో మెరుగైన సేవలు : సిఎస్‌డిటి

గుంతకల్లు రూరల్ : స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో మెరుగైన సేవలు అందించనున్నట్లు సిఎస్‌డిటి సుబ్బలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ నూతనంగా వచ్చే స్మార్ట్ కార్డుల్లో క్యూఆర్ కోడ్‌ను అనుసంధానం చేశారన్నారు. తద్వారా నకిలీ రేషన్ కార్డులు, డబుల్ కార్డులను ఏరివేయనున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఉండడంతో భవిష్యత్తులో వేలిముద్రలు సరిపోని, ముసలితనంతో ఐ స్కానింగ్ సరిపోని వారికి పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండవన్నారు.

మారని అనంత కార్పొరేషన్ అధికారుల తీరు..!

ఇష్టారాజ్యంగా ఉద్యోగుల వ్యవహారం

అవుట్‌సోర్సింగ్ వర్కర్ నిర్వాకంతో నీటి పన్ను రాబడికి గండి

మంత్రి నారాయణ స్పందించేరా..?

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో కొందరు ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. వీరి నిర్లక్ష్యంతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయవనరులు అందకుండా పోతున్నాయి. నిబంధనలకు తూట్లు పొడిచి స్వలాభం కోసం వ్యవహరిస్తున్న కొంతమంది టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ విభాగం ఉద్యోగులతో పాటు అవుట్‌సోర్సింగ్ వర్కర్లు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నా ఉన్నతాధికారులు కట్టడి చేయలేని స్థితిలో ఉన్నారనే అపవాదు ఉంది. ఇంజినీరింగ్ విభాగంలోని వాటర్ వర్క్స్‌లో అవుట్‌సోర్సింగ్ వర్కర్ రెవెన్యూ విభాగంలోని ఎ6 గుమస్తా వద్ద ఉండాల్సిన వాణిజ్య పన్నుల రికార్డులను గడిచిన నాలుగేళ్లుగా అతని దగ్గరే ఉంచుకున్నారు. ఈ రికార్డులను ఆ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి తారుమారు చేసి కార్పొరేషన్ వాణిజ్య నీటి పన్ను రాబడికి గండి కొడుతూ తన జేబులు నింపుకుంటున్న వైనం ఇటీవల వెలుగు చూసింది. రెండు నెలల క్రితం ఓ న్యాయవాది దీనిపై కార్పొరేషన్ ఉన్నతాధికారులను నిలదీశారు. ఓ వాణిజ్య భవనానికి సంబంధించి ఎనిమిదిన్నర లక్షల నీటి పన్ను బిల్లును లక్షన్నర రూపాయలకు తగ్గించి ఏఈ, డిఈఈల సంతకాలు లేకుండా పన్ను నోటీసులు పంపిన వైనం వెలుగు చూసింది. అయినా దీనిపై ఉన్నతాధికారులు కనీస విచారణ కూడా చేపట్టకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులను రికార్డులను రెవెన్యూ విభాగానికి అప్పగించేలా చర్యలు తీసుకోకపోగా అవుట్‌సోర్సింగ్ వర్కర్‌ను వెనకేసుకొస్తున్నారన్న ప్రచారమూ ఉంది. కార్పొరేషన్‌లో ఓ ఉద్యోగి అక్రమ కొళాయిలను యథేచ్ఛగా ప్రోత్సహిస్తూ తన జేబు నింపుకుంటున్నట్లు తెలుస్తోంది. సదరు ఉద్యోగి తోటి ఉద్యోగులతో కూడా పలుమార్లు కార్పొరేషన్‌లోనే ఘర్షణలు పడిన ఘటనలూ ఉన్నాయి. ఈయనపై బహిరంగ ఆరోపణలున్నా అటు ఉన్నతాధికారులు, ఇటు పాలకవర్గం ఆయనపై చర్యలు తీసుకోకుండా అతని అవినీతిని మరింత ప్రోత్సాహిస్తున్నట్లు సమాచారం.

కార్పొరేషన్‌లో ఉద్యోగుల బదిలీల విషయంలో డీమ్డ్ టు రిలీవ్ నిబంధనకు తూట్లు పొడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇంజినీరింగ్ సూపరింటెండెంట్ సీనియర్ అసిస్టెంట్ విభాగాధిపతి దృష్టికి తీసుకురాకుండానే బదిలీ వ్యవహారాన్ని నడిపిన అంశం కార్పొరేషన్‌లో పెనుదుమారాన్ని రేపింది. కార్పొరేషన్‌కు ఉద్యోగోన్నతిపై ఎలక్ట్రికల్ డిఈ స్రవంతి వచ్చింది. ఈమె విధుల్లో చేరిన వెంటనే డీమ్డ్ టు రిలీవ్ కింద సరెండర్ అయిన డిఈ దాక్షాయిని రిలీవ్ కావాల్సి ఉంది. బదిలీపై వచ్చి వారం క్రితం విధుల్లో చేరిన ఎలక్ట్రికల్ డిఈఈ స్రవంతికి బాధ్యతలు అప్పగించకుండా సరెండర్ అయిన డిఈ దాక్షాయిని విధుల్లో ఉంటున్నారు. అనంతపురం కార్పొరేషన్‌లోనే తాను కొనసాగేలా ఆగస్టు 30వ తేదీన అర్బన్ ఎమ్మెల్యే సంతకం ఉన్న లెటర్ ప్యాడ్‌ను తన సామాజిక వర్గ నేత ద్వారా తెప్పించుకుని విభాగం సూపరిండెంట్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కుళ్లాయప్పల ద్వారా నేరుగా కమిషనర్‌తో సంతకాలు పెట్టించారు. దీనిని ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ ఆఫీసుకు లేఖ పంపారు. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో డబ్బు చేతులు మారాయన్న ప్రచారం ఉంది. కొన్ని నెలల క్రితం ఇదేవిధంగా లక్షలాది రూపాయల బిల్లుల అప్లోడింగ్ సైతం సీనియర్ అసిస్టెంట్ కుళ్లాయప్ప మరో ఉద్యోగి లాగిన్ ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు సాక్షాలు వెలుగు చూశాయి. అయినప్పటికీ అక్రమాలకు పాల్పడే వారికిపై చర్యలు చేపట్టకుండా ఉన్నతాధికారులు ఉపేక్ష భావాన్ని ప్రదర్శించటం చూస్తే ఉన్నతాధికారులు అక్రమార్కులకు చేయూతనిస్తున్నారన్న వాదనలు విన్పిస్తున్నాయి.

టౌన్ ప్లానింగ్ విభాగంలో మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శిరీష పనితీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలోనే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విభాగంలో బిల్డింగ్ ప్లాన్లు అనుమతులు నామమాత్రంగానే సాగుతూ ఉన్నాయి. నగరంలో యథేచ్ఛగా భారీ బవంతుల నిర్మాణాల అనుమతులు లేకుండానే జోరుగా సాగుతున్నాయి. దీంతో కార్పొరేషన్‌కు ఫీజులు రూపంలో రావాల్సిన రాబడికి గండిపడుతోంది. ఈ శాఖ పరిధిలో పలు ఫైళ్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. వీటిన్నింటినీ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ సైతం నొక్కి చెప్పినా అధికార యంత్రాంగంలో కదలిక రావటం లేదు. ఇన్‌ఛార్జి ఎసిపిపై ఈగ వాలకుండా ఓ ఉన్నతాధికారి రక్షణ కల్పిస్తున్నారని విమర్శలున్నాయి. పన్నుల రాబడుల పెంపునకు కషి చేయాల్సింది పోయి వాటిని నీరు కార్చే విధంగా అవుట్‌సోర్సింగ్ వర్కర్లు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఇలా కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలు వరుసగా వెలుగు చూసినా దీనిపై ఉన్నతాధికారులు ఎందుకు నోరుమెదపడం లేదన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లోని అవకతవకలపై విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బంది, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : సిఐటియు

మొదటి పేజీ తరువాయి

అధికారులు పలు రకాలుగా వేధిస్తున్నారన్నారు. జరిమానాలు విధిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు ఇలాంటి శిక్షలు కూడా వారిపై మోపడం దారుణమన్నారు. ఈ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి ఆటో, క్యాబ్, టాటా ఏస్ డ్రైవర్ల కుటుంబాలను బజారు పాలు కాకుండా వారికి ఆర్థిక సహాయం అందించి రక్షించాలని వారు కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు రఫీ, ఆఫ్టర్ బాబా, కుళ్లాయప్ప, ఎఐటియుసి నాయకులు గౌస్, రమేష్, ఆటో కార్మిక నాయకులు కేశవ, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

గత నెల 28న ధర్మవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల లో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి. ఉదయ్ కిరణ్ (21) ఆగస్టు 28వ తేదీన ఎర్రగుంట మేడాపురం క్రాస్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. తిరుపతిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు.దీంతో కళాశాల విద్యార్థులు, కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇంచార్జ్ రమేష్ తదితరులు విద్యార్థి మృతికి ి సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలో బుదనాంపల్లిలో గట భుదాలమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. దుండగులు ఆలయంలోని హుండీని పగలగొట్టి అందులోని ఉన్న దాదాపు రూ 30వేల నగదును ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఆలయంలో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU.
I.P No:36/2022

Between:
1)B.Veera Prathap
2)D.Nagarjuna Reddy **...Petitioners**
AND
A.Govindarajulu & 13 Others **...Respondents**

NOTICE TO R1,R2,R3,R5,R6,R7, R8,R9,R11,R12,R13,R14,R15,R17

To,
R1: A.Govindarajulu, S/o Late Hanumanthappa, aged about 44 years, Hindu, Bussiness, Near A.P Litings, Bellary Road, Ananthapuramu Town.
R2: M.Surendra Babu, S/o Late M.Narayana, Aged about 55 years, Hindu, Hindu, D.No3/244, 4th Road, Ananthapuramu Town.
R3: S.Sreenivasulu S/o Late S.Hanumanthappa, aged about 44 years, Hindu, Bussiness, R/o Gooty R.S, Gooty Town, Ananthapuramu District.
R5: B.Lakshminarayana, S/o Late B.Obulappa, aged about 54 years, Hindu, Bussiness, Vadiyampeta, B.K.S Mandal, Ananthapuramu District.
R6: A.Nagalingam, S/o Late A.Obulesu, aged about 65 years, Hindu, Bussiness, Car Street, Dharmavaram Town, Sri Sathya Sai District.
R7: K.Vannuru Swamy, S/o K.Buden Saheb, aged about 45 years, Muslim, Bussiness, R/o Rayalacheruvu Village, Yadiki Mandal, Ananthapuramu District.
R8: A.Kavitha, W/o A.Kiran Kumar, aged about 40 years, Hindu, Bussiness, D.No: 1/42B, B.Camp, Kurnool Town,
R9: M.Adi Reddy, S/o M. Narayana Reddy, aged about 48 years, Hindu, Bussiness, D.No: 9/300, Y.S.R Nagar, Ananthapuramu District.
R11: K.Mansoor Ahmmed, S/o K.Chand Basha, aged about 43 years, Muslim, Gourav Homes, Ananthapuramu Town.
R12: C.Saraswathy, W/o C.Linga Reddy, aged about 38 years, Hindu, Bussiness, R/o Talupuru Village, Atmakuru Mandal, Ananthapuramu District.
R13: E.Nagaraju, S/o E.Kondanna, aged about 41 years, Hindu, R/o Hampapuramu Village, Rapthadu Mandal, Ananthapuramu District.
R14: M.Lakshminarayana,S/o M.Narayna Reddy R/o Atmakuru Mandal, Ananthapuramu District.
R15: C.Virupaksha, S/o Musturappa, aged about 31 years, Hindu, R/o Tenagal Village, Kundurpi Mandal, Ananthapuramu District.
R17: C.jayaram, S/o Mangappa, aged about 47 years, Hindu, krishnapuramu Village, Kundurpi Mandal, Ananthapuramu District.

పై నెంబరు I.Pలోని ప్రతివాదులు అయిన మీరు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తము 16-09-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

J.CHITTARANJAN
Advocate, Ananthapuramu
Cell.No. 9440222366

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్‌లో
O.S NO:87/2024

Between:
K.Abdul Khadar **...Plaintiff**
AND
G.Sai Sarath
To,
G.Sai Sarath,
S/o G.Gopal Rao,
Resident of Door No:15/1051-B, Water Tank Road, Tadipatri Town, Anantapur District,
...Defendant

ప్రతివాదికి నోటీసు

పై నెంబరు గల దావాలో వాది తనకు రావలసిన దావా ప్రోమిసోరి నోట్ బాకీ రాబట్టు నిమిత్తము పై తెలిపిన కోర్ట్ నందు నీ పై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తము తేది 16-09-2025న సదరు కోర్ట్ వారు వాయిదా వేసి వున్నారు. కావున నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని ఉదయం 10-30 గంటలకు హాజరు కావలయును. లేని ఎడల నీ పరోక్షము నందు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది :16-09-2025

K.S.PRABBHU KUMAR,
V.MURALI KRISHNA,
K.VENKATA REDDY,
V.GOWRI,
వాది పరం న్యాయవాదులు,
తాడిపత్రి, సెల్ నెంబరు:9849637883

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్‌లో
O.S NO:422/2024

Between:
E.Vara Prasad **...Plaintiff**
AND
Koneti Ravi Shankar
To,
Koneti Ravi Shankar
S/o Late K.Ranganna,
Resident of Door No.9-67, Ogety Street, Tadipatri Town, Anantapur District,
...Defendant

ప్రతివాదికి నోటీసు

పై నెంబరు గల దావాలో వాది తనకు రావలసిన దావా ప్రోమిసోరి నోట్ బాకీ రాబట్టు నిమిత్తము పై తెలిపిన కోర్ట్ నందు నీ పై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తము తేది 16-09-2025న సదరు కోర్ట్ వారు వాయిదా వేసి వున్నారు. కావున నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని ఉదయం 10-30 గంటలకు హాజరు కావలయును. లేని ఎడల నీ పరోక్షము నందు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది :16-09-2025

K.S.PRABBHU KUMAR,
V.MURALI KRISHNA,
K.VENKATA REDDY,
V.GOWRI,
వాది పరం న్యాయవాదులు,
తాడిపత్రి, సెల్ నెంబరు:9849637883

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్‌లో
I.A.No.787/2024 in O.S NO:422/2024

Between:
E.Vara Prasad **...Plaintiff**
AND
Koneti Ravi Shankar
To,
Koneti Ravi Shankar
S/o Late K.Ranganna,
Resident of Door No.9-67, Ogety Street, Tadipatri Town, Anantapur District,
...Defendant

ప్రతివాదికి నోటీసులు

అర్జీదారు ప్రోమిసోరి నోటు బాకీ రాబట్టు కొను నిమిత్తము పై అర్జీ దాఖలా షెడ్యూలు ఆస్తిని జప్తు చేయుటకు పై అర్జీ దాఖలు చేసియున్నాడు. సదరు మీ అర్జీ హాజరు నిమిత్తము 16-09-2025 తేదికి కోర్ట్ వారు వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తెలిపిన తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్ట్ వారి ఎదుట హాజరు కావలయునని ఇందుమూలముగా తెలియచేయడమైనది. అట్లు రాని యెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

SCHEDULE(1)

PROPERTY SITUATED WITHIN THE RD OF ANANTAPUR, SRD OF TADIPATRI AND FORMING PART OF HUSSANPURAM VILLAGE FEILDS.

S.No	NATURE	SURVEY. NO	FULL EXTENT	ACTUAL EXTENT	Plot No
1.	Govt. Dry	233-A/2	A-2-09 pykl	A.0-01 $^{1/2}$ Cents	56

Boundaries:
East: Survey No.233-B Land,
West: 20 Feet Rasta,
North: in the Same Survey Number Plot No.55
South: in the Same Survey Number Plot No.57
Measurements:
East to West : 32 $^{1/2}$ Feets or 9.91 meters.
North to South : 20 Feets or 6.10 meters.

SCHEDULE(2)

S.No	NATURE	SURVEY. NO	FULL EXTENT	ACTUAL EXTENT	Plot No
1.	Govt. Dry	233-A/2	A-2-09 pykl	A.0-01 $^{1/2}$ Cents	57

Boundaries:
East: Survey No.233-B Land,
West: 20 Feet Rasta,
North: in the Same Survey Number Plot No.56
South: in the Same Survey Number Plot No.58
Measurements:
East to West : 32 $^{1/2}$ Feets or 9.91 meters.
North to South : 20 Feets or 6.10 meters.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

K.S.PRABBHU KUMAR,
V.MURALI KRISHNA,
K.VENKATA REDDY,
V.GOWRI,
వాది పరం న్యాయవాదులు,
తాడిపత్రి, సెల్ నెంబరు:9849637883

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, కదిరి
O.S. No.481/2022

Between:
గుర్రాజు వెంకట లక్ష్మమ్మ D/o జి.మోరెప్ప W/o రామప్ప D.NO:1-128, రాయలపాడు, శ్రీనివాసపురం (తాలుకా) కోలార్ (జిల్లా) కర్ణాటక (స్టేట్). **...వాది**
మరియు
గుర్రాజు చిన్న వెంకటరమణ మరియు ఇతరులు **...ప్రతివాదులు**

10వ ప్రతివాదికి దావా సమను

TO,
D10: పోతినే పార్వతమ్మ W/o పి.వెంకటరమణ డోర్ నెంబరు:9-23, 9/206, గుర్రాజువాండ్లపల్లి H/o తలమర్లవాండ్లపల్లి, నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. అను మీ పైన వాది అయినటువంటి గుర్రాజు వెంకటలక్ష్మమ్మ ఆస్తిలో విభాగం కొరకు ఆస్తిలో బాగ పరిష్కార నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హజరు నిమత్తం, పై వారి కోర్టునందు 11/09/2025 తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదీన, ఉదయం 10:30 గంటలకు, మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు గానీ యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 11-09-2025
స్థలం: కదిరి

వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.యల్,
కె.గంగాధర, బి.కాం, బి.యల్,
వాదితరుపు వకీలు, కదిరి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వైసిపి మైనార్టీ నాయకులు

కలెక్టరేట్ వద్ద వైసీపీ మైనార్టీ నేతల ఆందోళన

అనంతపురం కలెక్టరేట్ : ఇమామ్, మౌజన్‌లకు 11 నెలల నుంచి వేతనాలు అందలేదని, తక్షణం చెల్లించాలంటూ వైసిపి మైనార్టీ విభాగం నేతలు సోమవారం కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకుల మాట్లడుతూ ఇమామ్, మౌజన్ లు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వేతనాలను విడుదల చేయాలని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మైనారిటీ విభాగం సైపుల్లాబేగ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ బాషా, మేయర్ వసీం, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్, రహంతుల్లా, అష్ఫల్, కార్పొరేటర్లు అబూసలేహా, ఇషాక్, అనంతపురం పార్లమెంట్ పరిధి మైనారిటీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'అన్నదాత పోరు' ర్యాలీ

పుట్లూరు : యూరియా కొరత, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అనంతపురంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా టవర్‌క్లాక్ మీదుగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కావున మండలం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టర్లు విడుదల

యాడికి : మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న అన్నదాత పోరు ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు, నాయకులు కోన శివారెడ్డి, పి.నాగిరెడ్డి, పేరం వాసుదేవరెడ్డి, బీసీ మల్లికార్జున, రంగస్వామి, మనోహర్‌రెడ్డి, రామకృష్ణ, కొండారెడ్డి, సాంబశివుడు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కార్యదర్శికి సన్మానం

పుట్లూరు : బదిలీపై వెళ్తున్న మండల పరిధిలోని కందికాపుల పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్4) వసుంధరను సర్పంచి శివరామయ్య సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత దినోత్సవం

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో సోమవారం అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని కెఎస్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, ఎఎఒ బృంద, సీనియర్ ఆడిటర్ పాల్, విశ్రాంత టీచర్ శ్రీరాములు, డాక్టర్ రామలింగయ్య, విశ్రాంత డిఎస్‌పి హరి, డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న పాల్గొన్నారు.

ఎంఆర్‌పి ధరకే ఎరువులను విక్రయించాలి

బెలుగుప్ప : ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిర్ణయించిన ఎంఆర్‌పి ధరలకే ఎరువులను విక్రయించాలని తహశీల్దార్ బి.అనిల్‌కుమార్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని గుండ్లపల్లిలోని కీర్తి ఫర్టిలైజర్స్ దుకాణం, బెలుగుప్పలోని గురుశ్రీ ఆగ్రో ఎంటర్‌ప్రైజెస్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా దుకాణాల్లో ఎరువుల నిల్వలు, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్, నరసాపురం వీఆర్వో రాజశేఖర్, వ్యవసాయ సిబ్బంది కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ మల్లికార్జునరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు, వినతిపత్రం అందజేస్తున్న బీడీ వర్కర్స్ యూనియన్ నేతలు

ప్రజాశక్తి-అనంతపురం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎపి భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం నగరంలోని శ్రీ విజయనగర లా కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, వివిధ ప్రయివేట్, ప్రభుత్వ నిర్మాణ సంస్థల నుంచి లేబర్సెస్ వసూలుకు సంబంధించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల నమోదు, రిజిస్ట్రేషన్, రెన్యువల్, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల నుంచి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సెస్ అమౌంట్ బోర్డుకు తూచా తప్పకుండా చెల్లించేందుకు అవసరమైన చర్యల చేపట్టాలన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం బోర్డు తీసువాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనరసయ్య, శ్రీ సత్యసాయి సహాయ కార్మిక కమిషనర్ శ్రీకాంత్ నాయక్, ధర్మవరం సహాయ కార్మిక కమిషనర్ సూర్యనారాయణ, అనంతపురం సహాయ కార్మిక కమిషనర్ లావణ్య, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ)కు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా పలు సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఉమాగౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నీల రామాంజనేయులు, ప్రసాద్, సిఐటియు అనంతపురం పట్టణ కార్యదర్శి వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా రవాణా సౌకర్యం

ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు


మాట్లాడుతున్న పూల నాగరాజు

ప్రజాశక్తి-అనంతపురం

ఈనెల 10వతేదీన అనంతపురంలో నిర్వహించనున్న 'సూపర్‌హిట్' సభకు పటిష్టంగా రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు తెలిపారు. 'సూపర్ సిక్స్' సభ ఏర్పాట్లపై అనంతపురం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వినోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌తో కలిసి ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా పూల నాగరాజు బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం వివిధ రూట్లలో బస్సుల ఏర్పాటుపై వివరించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులను వేధిస్తున్న ఎస్‌టిఐపై చర్యకు డిమాండ్

ఉరవకొండ : ఉరవకొండ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులను వేధిస్తున్న డిపో ఎస్‌టిఐ రమణమ్మపై చర్యలు తీసుకోవాలని ఎపిపిటిడి ఉరవకొండ డిపో కార్మిక పరిషత్ అసోసియేషన్ అధ్యక్షులు మోపిడి రామాంజనేయులు, సెక్రటరీ వెంకటేశులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఎపిటిటిడి ఉరవకొండ డిపో కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపోలో ఎస్‌టిఐ రమణమ్మ వేధింపులకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవడంతోపాటు నూతన డిజిటల్ చార్ట్‌ను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీటీడీ కార్మిక పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌కెయు ఉద్యోగి కుమార్‌కు నివాళి

అనంతపురం : ఎస్‌కెయులోని పూలే భవనంలో ఇటీవల మృతిచెందిన ఉద్యోగి కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు ఉపకులపతి బి.అనిత, రెక్టార్ జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ డి.ఆంజనేయులు, పిఆర్ఒ కె.రామగోపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాన్యం భూములను కాపాడాలని వినతి

నార్పల : మండల పరిధిలోని సిద్ధిరాచర్ల పంచాయతీలోని దుర్గం గ్రామంలో మాన్యం భూములను కాపాడాలని సర్పంచి రామాంజనేయులు కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ అరుణకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శెట్టప్ప, రామాంజనేయులు, రాము, మనోజ్, చకిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

కడపకు వెళ్లిన వ్యకాసం జిల్లా నేతలు


కడపు చేరిన వ్యకాసం నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కడపలో నిర్వహిస్తున్న జాతీయ సమావేశాలకు జిల్లా నుంచి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

కులవృత్తిదారులను బతికించండి

క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు


వినతిపత్రం అందజేస్తున్న క్షవర వృత్తిదారులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని కార్పొరేట్ సెలూన్ దుకాణాలను తొలగించి సంప్రదాయ కులవృత్తిదారులను బతికించాలని క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు క్షవర వృత్తిదారులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, ఆర్డీవో కార్యాలయ కార్యనిర్వహణ అధికారిని సోమవారం వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు. దీంతో క్షవర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల బతుకులు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది యువత డిగ్రీలు, పీజీలు చదివి ఉద్యోగాలు రాక కులవృత్తిలో పుట్టినందుకు వత్తిని నమ్ముకుని జీవిస్తున్న తమకు కార్పొరేట్ సెలూన్ దుకాణాలు తమ కడుపు కొడుతున్నాయన్నారు. కావున అలాంటి వాటిని తొలగించి మమ్మల్ని, తమ కుటుంబాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు స్వామిదాస్, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, ఎస్సీ, ఎస్టీ నాయకులు చెన్నై మస్తాన్, నాయిబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మాణిక్యం, వేణు, పరమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' సభను విజయవంతం చేద్దాం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీధర్


విలేకరులతో మాట్లాడుతున్న జెఎల్ మురళి

ప్రజాశక్తి అనంతపురం

ఈనెల 10వ తేదీన నగరంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను విజయవంతం చేద్దామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని మురళి క్యాంప్ కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు, తెలుగు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసిన విషయం తెలిసిందే అన్నారు. దీంతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఐఎంఎం బాషా, జాకీర్, బీసీ నాయకులు తలారి నాగేంద్ర, మధుసూదన్‌గౌడ్, బోయ గంగాద్రి, శేఖర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎం.సునీల్, 6వ డివిజన్ ఇన్‌ఛార్జి సుంకర రమేష్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అనిల్‌నాయుడు, 3వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి వాణి, 7వ డివిజన్ ఇన్‌ఛార్జి హేమంత్, స్టోర్ డీలర్లు ఖాజా, అరుణ, ఉషారాణి, తెలుగు మహిళలు ప్రమీలమ్మ, సులోచనమ్మ, నూర్జాహన్, శకుంతల, గంగాదేవి, భారతీదేవి, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

గుంతకల్లు : వివిధ వ్యాధులతో ఇబ్బందులు పడి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వర్తించక ప్రయివేటు వైద్యం పొందిన వారికి మంజూరైన సిఎం రిలీఫ్ చెక్కులను సోమవారం స్థానిక గుంతకల్లుప్ప కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బూచి రామ్‌ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, కూటమి నేతలు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి



మండల మహాసభలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-పామిడి

రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కానున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన సోమవారం పామిడిలో ఉన్న అంబేద్కర్ భవన్‌లో మండల మహాసభ నిర్వహించారు. ముందుగా రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు అనిమిరెడ్డి ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వాల విధానాల ఫలితంగానే వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమన్నారు. రైతాంగం కోరుతున్న విధంగా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకురావాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సోలార్ కు భూసేకరణ చేయాలని, బలవంతపు భూ సేకరణ ఆపాలని, లీజు విధానంలో మార్పులు చేసి రైతులకు అనుకూలంగా తీసుకురావాలని, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని వ్యతిరేకించాలని, డిమాండ్ చేశారు. యూరియా అక్రమ నిలువలను అరికట్టాలి, బ్లాక్‌లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లేష్, రైతుసంఘం నాయకులు లక్ష్మణ్ కుమార్, సాయికుమార్, దేవేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, గోవిందు, రామాంజనేయులు, లక్ష్మన్న, రంగనాయకులు, నరసింహులు, బాబు, శివ కుమార్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

సిఐటియు నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను అమలు చేయాలని సిఐటియు ఎపి బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు టి.ప్రసాద్, కార్యదర్శి టి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని గణేనాయక్ భవన్‌లో ఉన్న సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎపి బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షలకుపైగా భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరిలో అనేకమంది పని స్థలం, ప్రయాణంలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మరికొంత మంది శాశ్వత వికలాంగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కార్మికులకు బోర్డు ద్వారా పథకాలు అమలవుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సంక్షేమ పథకాలు నిలిపివేయడం అన్యాయమన్నారు. కావున విజయోత్సవ సభ నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు వీటన్నింటిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నాగరత్నమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాగౌడ్, కార్మిక నాయకులు అశోక్, వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి : వైసిపి

గుత్తి : కూటమి ప్రభుత్వం జిల్లాలోని రైతులను ఆదుకోవాలని వైసిపి పట్టణ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు కోన మురళీధర్‌రెడ్డి, డి.హుస్సేన్‌పీరా డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రైతంగ సమస్యల పరిష్కారం కోసం గుంతకల్లులోని ఆర్డీవో కార్యాలయం వద్ద వైసిపి చేపట్టిన ఆందోళనకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వాల్మీకి శివ, వి.వరదరాజులు, నాయకులు పి.సునీల్‌కుమార్, మల్లికార్జున, చెన్నాజీ అబ్దుల్, చిన్న పుల్లప్ప, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గుత్తి : ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం గుత్తిలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పెన్షనర్ల భవనంలో ఉప ఖజానా అధికారి సురేష్ బాబు, సంఘం అధ్యక్షులు కె.అబూబకర్, కోశాధికారి జెన్నే కుళ్లాయిబాబు చేతుల మీదుగా విశ్రాంత ఉపాధ్యాయులు జెజె.మనో రంజిత, సిహెచ్ రూతమ్మ,దుర్గమ్మ, గోవిందు, లక్ష్మీనారాయణరెడ్డికి బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై గ్రామసభ



గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

పుట్లూరు : ఉపాధి హామీ పనులపై మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామజిక తనిఖీ బృందం సభ్యులు, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ బృందం ఎస్ఆర్‌పి వై.లక్ష్మీనారాయణ, బి.కన్నారెడ్డి గ్రామస్థాయిలో ఉపాధి పథకం వేతనదారుల హక్కులు, సౌకర్యాలు, వేతనరేటు, పనులు, పనుల ప్రాముఖ్యతపై ర్యాలీ, పిఆర్ఎ మ్యాపింగ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిఆర్ బ్రహ్మయ్య, రాష్ట్ర బీసీ సెక్రటరీ పి.శ్రీనివాసులు, సర్పంచు ఎ.పక్రుబీ, ఎంపిటిసి లక్ష్మీనారాయణమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ హరినాథ్, టెక్నికల్ అసిస్టెంట్ రామాంజనేయులు, డిఆర్‌పి ఎస్‌టి రవికుమార్, శివప్రసాద్, మల్లికార్జున, డి.మల్లికార్జున, సుబ్రమణ్యం, రవీంద్ర, గంగప్ప, చిన్న సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

యుటిఎఫ్ 'రణభేరి'ని విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 15న కర్నూలులో ప్రారంభమై 16న గుంతకల్లు ప్రాంతంలో ప్రవేశించనున్న రణభేరి ప్రచార జాతాలో ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం గేయానంద్ స్వగృహంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రణభేరి జాత గుంతకల్లు నుండి ప్రారంభమై ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం మీదుగా అనంతపురం చేరుకుని కళ్యాణదుర్గం బైపాస్ నుంచి బైక్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకూ కొనసాగుందన్నారు. చివరగా ఫెర్రర్ విగ్రహం దగ్గర సమావేశంతో జాతా ముగించుకుని జిల్లాలో నుంచి సత్యసాయి జిల్లాకు వెళ్తుందన్నారు. కావున జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, మోడల్ స్కూల్ శివానంద, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, కోటేశ్వరప్ప, సిఐటియు నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతురాయుడు, వివిధ మండలాల నాయకులు ఓబుళపతి, బికె నారాయణ, రమేష్, వెంకట్‌నాయుడు, ఆదిశేషయ్య, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మంచి ఆహారంతోనే మెరుగైన ఆరోగ్యం

ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి



స్టాళ్లలోని వంటకాలను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతపురం

మనం తీసుకునే ఆహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యమని ఎస్వి డిగ్రీ, పిజి కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్థానిక కళాశాలలో ఫుడ్ సైన్స్, టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, పోటీన్, ఫైబర్, సూక్ష్మపోషకాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, రోగాలను తరిమికొట్టేందుకు.. రోగ నిరోధక వ్యవస్థ ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్లపై ఆధారపడి ఉంటుందన్నాడు. ఇవి శరీరానికి పుష్కలంగా అందితేనే రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వివి ప్రసాద్, కళాశాల ఎఒ శ్రీనాథ్, బయోసైన్స్ విభాగం అధ్యాపకులు ఎస్.రిజ్వానాబేగం, జి.సాయిప్రీతి, మలీహా, కళ్యాణ్‌చక్రవర్తి, సుమంత్, సుదర్శన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ విజయశ్రీ

మెడికల్ కళాశాల తనిఖీ

అనంతపురం : మెడికల్ కళాశాలలోని అనాటమీ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయశ్రీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, అధ్యాపకేతర సిబ్బంది వివరాలు, వారి హాజరు వివరాలు, వైద్య విద్యార్థుల పరిశోధన పత్రాలు, సెమినార్లు, క్లాసులు, తదితర వివరాలపై ఆరాతీశారు. తర్వాత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాళ్లతోపాటు డాక్టర్ తెలుగు మధుసూదన్, డాక్టర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా స్కూల్ గేమ్స్

అనంతపురం సిటీ : ఉమ్మడి అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్‌కు పటిష్టంగా ప్రణాళికలు రూపొందించినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీనివాసులు, శకుంతలాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఉమ్మడి అనంతపురం ఆధ్వర్యంలో అండర్-14, 17, 19 బాలుర, బాలికల వయో విభాగాల జిల్లా స్కూల్ గేమ్స్ టీంల ఎంపికలు ఉమ్మడి జిల్లాస్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని పాఠశాలల అర్హత కలిగిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించుకోవాలని కోరారు.

సిఎంను కలవడానికి అవకాశం కల్పించాలని వినతి

అనంతపురం సిటీ : సూపర్ సీట్ సూపర్ సక్సెస్ కార్యక్రమానికి విచ్చేస్తున్న సిఎం చంద్రబాబును కలవడానికి అవకాశం కల్పించాలని బెస్త సేవా సంఘం నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవాసంఘం జిల్లా అధ్యక్షులు కెవి రమణ, ట్రెజరర్ నాగేంద్ర, ఉపాధ్యక్షులు గంగప్ప, కార్యదర్శి హరినాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి

ఆత్మకూరు : విశాఖపట్నంలో మైనర్ మూగబాలిపై అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన వికలాంగుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం మత్తులో మైనర్ మూగ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఇద్దరు నిండితులను పోలీసులు అరెస్టు చేసి ఉరితీయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా వసంతకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ వెంకటేష్, ఓబన్న పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కెల్లో అందుబాటులో యూరియా

శింగనమల : మండల పరిధిలోని శింగనమల, కొరివిపల్లి, ఉల్లికల్లు ఆర్ఎస్‌కెల్లో ఒక్కొక్క కేంద్రానికి 12 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా చేరిందని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు ఒరిజినల్ పట్టాదారు పాసుబుక్కు, ఆధార్‌కార్డు తీసుకొచ్చి తీసుకెళ్లాలని కోరారు.

చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

శింగనమల : అనంతపురంలో ఈనెల 10న నిర్వహించనున్న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' విజయోత్సవ సభను విజయవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అమలైన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. దీంతో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ విజయోత్సవ సభను అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

'సూపర్ సిక్స్' సభను విజయవంతం చేయండి : విప్

ప్రజాశక్తి-బొమ్మనహాల్

అనంతపురంలో ఈ నెల 10వ తేదీ నిర్వహించే 'సూపర్ సిక్స్-సూపర్‌హిట్' సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించి సోమవారం టిడిపి శ్రేణులతో మండలంలోని దేవగిరి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో కాలవ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. దీంతో అనంతపురంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కూటమి శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లాలని కోరారు. మండల వ్యాప్తంగా 5వేలకు పైగా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

విద్యార్థిని వైద్యానికి బద్దెనాయక్ ఆర్థికసాయం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

శెట్టూరు మండలంలోని ఐదుకల్లు జడ్పీ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న బి.శ్రీప్రియకు మెదడు ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం శ్రీప్రియ బెంగళూర్‌లోని సెయింట్ జాన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. బేల్దారి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే బాలిక తండ్రి బోయ సతీష్ శ్రీప్రియ చికిత్స కోసం ఇప్పటికే రూ. 9 లక్షల దాకా ఖర్చు చేశాడు. బాలిక కొలుకోవడానికి 6 నెలలు సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దె నాయక్ సోమవారం బాలిక తండ్రికి రూ. 20వేలు ఫోన్ పే చేశారు. ఈ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు కూడా శ్రీప్రియకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. ఎంఇఒ శ్రీధర్, బద్దెనాయక్, సాయం అందించిన ఉపాధ్యాయులకు బాలిక తండ్రి సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

భూసేకరణ చట్టం బుక్‌లెట్ విడుదల

ప్రజాశక్తి-రొద్దం

2013 భూసేకరణ చట్టంపై రూపొందించిన బుక్‌లెట్‌ను సోమవారం స్థానిక చావిడి వద్ద ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టంలో ఏముంది? ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కుంటే భూ రక్షణ కోసం రైతులు ఏమి చేయాలి అనే విషయాలను హైకోర్టు న్యాయవాది సిహెచ్.రవికుమార్ సహకారంతో ముఖ్యమైన అంశాలను మాత్రమే ఈ బుక్‌లెట్‌లో పొందుపరిచారన్నారు. రైతులు, ప్రజలు అందరూ దీనిని చదవాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో ఏడాదికి రెండు మూడు పంటలు పండే సారవంత మైన లక్షలాది ఎకరాల భూమిని సన్న, చిన్న కారు రైతుల నుంచి బలవం తంగా తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఏమి చేయాలో తెలుసుకోవ డానికి 2013 భూసేకరణ చట్టం ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి, జిల్లా కమిటీ సభ్యులు ఫకృద్దీన్, టౌన్ హమాలీ సంఘం సభ్యులు గోపాలప్ప, రుద్రప్ప, వెంకటరాముడు, లక్ష్మినరసప్ప, రైతులు పాల్గొన్నారు.



భూసేకరణ చట్టం బుక్‌లెట్ విడుదల చేసిన నాయకులు

ఎంజెపిల్లో నాణ్యమైన విద్య : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మజ్యోతిరావుపూలే(ఎంజెపి) పాఠశాలల్లో ఆరోగ్య భద్రతతకు కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆమె సోమ వారం పట్టణంలోని ఎంజెపి స్కూల్‌ను ప్రభుత్వ చీఫ్ విప్ జివి.ఆంజనేయులుతో కలిసి సందర్శించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేరొందిన కార్పొరేట్ విద్యా సంస్థలతో దీటుగా ఎంజెపి పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నా మని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో కార్పొరేట్ విద్యా సంస్థలు, గురుకులాల కంటే ఎంజెపి స్కూళ్ల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. అందుకే బిసి గురుకు లాల్లో ప్రవేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉందని వెల్లడించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరవాత బిసి హాస్టళ్లు, ఎంజెపి పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించామ న్నారు. గురుకులాలకు నిరంతరం విద్యుత్ ఉండేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌వో ప్లాంట్లు, కంప్యూటర్ ల్యాబ్‌లు నెలకొల్పామన్నారు. మెనూ ప్రకారం సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం వర్తింప చేయడంతో పాటు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు అందజేశామన్నారు. బాత్‌రూంలు, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశ్రాంత గదులతో పాటు తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, బ్లాంకెట్లు, ఇతర కాస్మొటిక్ వస్తువులు అందజేశామన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా సౌకర్యాలు



ఎంజెపిలో ఏర్పాటు చేసిన స్మార్ట్ పే ఫోన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

గురుకులాలకు ఎన్టీఆర్ హయాంలోనే నాంది

బిసి బిడ్డలు ఉన్నత విద్యనభ్యసించాలన్న లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ రాష్ట్రంలో గురుకుల పాఠశా లలకు నాంది పలికారని మంత్రి సవిత తెలిపారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సిఎం చంద్ర బాబు రాష్ట్రంలో బిసి బిడ్డల చదువుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఎంజెపి స్కూళ్లను గత టిడిపి ప్రభుత్వాలే ఏర్పాటు చేశాయన్నారు. 2019-24 మధ్య జగన్ హయాంలో బిసి హాస్టళ్లు, గురుకులాలు నిరాదరణకు గురయ్యాయన్నారు. కనీసం మరమ్మతులు చేపట్ట లేదని, విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించలేదని మండిపడ్డారు. 2014-19 మధ్య అప్పటి సిఎం చంద్రబాబు 28 గురుకులాలకు అనుమతులివ్వడంతో పాటు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్ వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. బిసి బిడ్డలు చదువు కోవడం జగన్‌కు ఇష్టం లేదని మంత్రి విమర్శించారు. బిసి హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని, సమస్యలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేయొద్దన్నారు. కార్యక్రమంలో మార్కెఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎంజెపి స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాగు, సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

మంత్రి సవిత

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలో తాగు, సాగునీటి సమస్యపై ఇప్పటికే సిఎం చంద్రబాబుతో చర్చించామని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ నెల 10వ తేదీ అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభకు మండలంలోని కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. సభకు జనసమీకరణ విషయంపై సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల హామీలను నెరవేర్చిందన్నారు. ఈ క్రమంలో అనంతపురంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కూటమి ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు హాజరవుతారన్నారు. కావున మండలం నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచేసి భారీగా తరలించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నాయకులు సోమశేఖర్, నరేష్, ఉత్తమ్‌రెడ్డి, అజమతుల్లా, వేణు, జయరాం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి-మడకశిర టౌన్

విద్యార్థులు ఇష్టపడి చదవాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుండుమల మాట్లా డుతూ అధ్యాపకులు విద్యార్థులకు విలువ లతో కూడిన విద్యను అందించాలన్నారు. క్రమశిక్షణతో మెలిగేలా తీర్చిదిద్దాలని సూచిం చారు. విద్యార్థులు కూడా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాను అధిరోహించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాల న్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపల్స్ నారాయణరెడ్డి, మధు, అధ్యాపకులు, వక్కలిగ కార్పొ రేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

'ఉల్లాస్ అక్షరాంధ్ర'తో అక్షరాస్యులు కండి : విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

ప్రభుత్వం చేపడుతున్న 'ఉల్లాస్ అక్షరాంధ్ర' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ చదవడం, రాయ డం నేర్చుకొని కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధి వైపు నడపాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి కాలవ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదరికం, వెనుకబాటుతనం, కుటుంబ పరిస్థితుల కారణంగా అనేకమంది ఆడపిల్లలు చదువుకు దూరంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులకు చదువు రాకపోతే పిల్లల చదువు పట్ల వారి బాధ, ఆవేదన వర్ణనాతీతం అన్నారు. చదువుకు దూరంగా ఉన్న బాల బాలికలు, తల్లిదండ్రులకు విద్య నేర్పించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువురాని వారి తల్లిదండ్రులకు వారే గురువులై అక్షరాలు దిద్దించాలన్నారు. కనీసం చదవడం, రాయడం నేర్పించాలన్నారు. ప్రముఖులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

చదువు రాకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఝాన్సీలక్ష్మీబాయి, తదితర ఏకపాత్రాభినయాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ చాటిన విద్యార్థులకు విప్ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎంఇఒ వెంకటరమేష్, కౌన్సిలర్లు లావణ్య, శారద, సిడిపిఒ ఎఎల్.పద్మావతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ లక్ష్మి, వయోజన విద్య పర్యవేక్షకులు పరమేశ్వరప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని తుంగోడు పంచా యతీలో సర్వే నెంబర్-28లో తరతరాలుగా సాగు చేసుకుం టున్న వ్యవసాయ భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆరు గ్రామాల రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ తుంగోడు పంచాయతీలోని సర్వే నెంబర్ 28లో కొలింపల్లి, కావేటినాగేపల్లి, చిన్నబాబయ్యపల్లి, కూగాటి మానిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది రైతులు తరతరాలుగా భూమిని సాగు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నామన్నా రు. అయితే కూటమి ప్రభుత్వం తమకు సాగు భూ ములకు పట్టా దారు పాసు పుస్తకాలు ఇవ్వక పోగా రహస్యంగా ఏదో కంపెనీకి అంటగట్టి రైతుల కడుపు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి జంతువుల బెడదతో కొందరు రైతు లు భూములు సాగు చేయక పోవడంతో ఆ



తహశీల్దార్ కార్యాలయంలో బైఠాయించిన రైతులు

భూమి సాగు భూమి కాదని అధికారులు నివేదిక పంపించి ఆ భూములను స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమయ్యారన్నారు. ఈ భూ సేకరణను వెంటనే ఆపి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా భూములు మాకు దక్కేంత వరకూ ప్రాణాలైనా అర్పిస్తామని హెచ్చరిం చారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రెడ్డిశేఖర్‌కు రైతులు వ్యక్తిగతంగా అర్జీలు సమర్పించారు. కార్యక్రమం లో రైతులు రామకృష్ణారెడ్డి, గంగమ్మ, సిపిఎం వెంకటేష్, అశ్వర్థరెడ్డి, బాంబుల శివారెడ్డి, వెంకట్రాముడు, బాబయ్య, గంగప్ప పాల్గొన్నారు.

'గ్రీవెన్స్'కు అధికారుల డుమ్మా..!

ప్రజాశక్తి-బొమ్మనహాల్

గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని మండల స్థాయిలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్క రించేలనే ఉద్దేశం తో ప్రభుత్వం, ఉన్నతాధి కారులు ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయాల్లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. అయితే బొమ్మనహాల్‌లో ప్రతి సోమవా రం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా మండల స్థాయి అధికారులు చాలా మంది గైర్హాజరు అవుతు న్నారు. దీంతో అధికారులు లేకపోతే తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించగా తహశీల్దార్, వ్యవసాయ అధికారి, విద్యుత్, హెచ్ఎల్‌సి అధికారులు తప్ప మిగిలిన అధికారు లందరూ గైర్హాజరయ్యారు. దీంతో గృహ నిర్మాణ బిల్లులు, గుంతలమయమైన రహదారులు, ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న విష వాయు వులు, వ్యర్థాల వల్ల ఏర్పడే కాలుష్యం, తదితర సమస్యలతో వచ్చిన ప్రజలు ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రానప్పుడు గ్రీవెన్స్ నిర్వహించడం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం గ్రీవెన్స్‌కు మండల స్థాయి అధికారులందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గ్రీవెన్స్‌కు హాజరైన కేవలం ఐదుగురు అధికారులు



చరిత్రలో నిలిచేలా 'సూపర్‌హిట్' సభ

టిడిపి మంత్రులు, ఎమ్మెల్యేలు - బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురంలో ఈ నెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా కూటమి ముఖ్య నేతలంతా హాజరవుతున్న సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న పనులను రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, అధికారులు సోమవారం మధ్యాహ్నం పర్యవేక్షించారు. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, నారాయణ, మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు పల్ల శ్రీనివాస్, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, డిఐజి సిమోషి, అనంతపురం ఎస్పీ జగదీష్, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పలువురు పోలీస్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. సభా వేదిక ప్రాంగణం, ప్రత్యేక గ్యాలరీలు, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ స్థలాలు పరిశీలించి ఏర్పాట్ల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. సూపర్‌హిట్ సభలో పాల్గొనేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని చెప్పారు. కూటమి నాయకులు సమన్వయంతో బహిరంగ సభ ఏర్పాట్లను దిగ్విజయంగా పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు. 15 నెలల పాటు కూటమి పాలన చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈ సభ ద్వారా తెలియజేస్తామన్నారు.


సూపర్ హిట్ కార్యక్రమ ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్


హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న అనంత కలెక్టర్ వినోద్‌కుమార్

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. సోమవారం నాడు అనంతపురం – బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలీప్యాడ్‌లలో ఏర్పాట్లను ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీఎం సెక్యూరిటీ అధికారులతో పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణతో కలిసి పరిశీలించారు.











యూరియా పంపిణీ

ప్రజాశక్తి తనకల్లు

మండల పరిధిలోని బాలసముద్రం పంచాయతీలో 70 మంది రైతులకు ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున మొత్తం 140 బస్తాల యురియాను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తహశీల్దార్ షాబుద్దీన్, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాల్యం నాగభూషణ, మండల వ్యవసాయ అధికారి భారతి, మాజీ సర్పంచి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు సోమవారం విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాలలో నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నేత్రదానంపై అవగాహన ఏర్పరచుకుని నేత్రదానం లో భాగస్వాములై భారతదేశంలో అందత్వ నివారణకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నరసింహులు, సూపరింటెండెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్, డాక్టర్ మాధవి, డాక్టర్ విజయ, డాక్టర్ రాముడు, సత్యనిర్ధారణ్, సేవా సంఘం సభ్యుడు ఆప్టలమిక్ ఆఫీసర్ శ్రీ ఉరుకుందప్ప రోటరీ క్లబ్ సభ్యులు నేత్రదానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం అధ్యక్షులు గాజుల సురేష్, టి చంద్రశేఖర్ రెడ్డి, మాధవ, చంద్రశేఖర్ జుజారు రఘు, ప్రభాకర్ రెడ్డి, ధనుంజయ, ఓబులయ్య, గాజుల శేషు నాగేశం, నాగార్జున, వెంకటేష్, ఆదినారాయణ, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

సత్య సాయి బాబా 100వ జన్మదినోత్సవ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కర్తవ్యం దైవం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొత్తచెరువులోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో, ప్రయివేటు పాఠశాలలు శ్రీ చైతన్య, నారాయణ, శాంతినికేతన్ పాఠశాలలో 8,9,10 చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు గోపాల్, నూర్జహాన్, ఉపాధ్యాయులు విశ్వేశ్వరయ్య, అనంతలక్ష్మి సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

వాతావరణం లోని మార్పుల వలన కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ అధికారిని ఫైరోజ్ బేగం అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం మండలపరిధిలోని ఒడిసి, బీసీ కాలనీ, బోడెద్దుల వారిపల్లి, రామిరెడ్డి పల్లి, మహమ్మదాబాద్ క్రాస్ గ్రామాలను సందర్శించి ఆరోగ్యసిబ్బంది ద్వారా చేపట్టిన ఇంటింటా సర్వే, పరిసరాల పరిశుభ్రత తదితర చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సునీల్, వైద్యాధికారులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, సిబ్బంది ప్రమీల, దేవలా నాయక్, లక్ష్మీ నాయక్, శశిధర్, సరిత, ప్రభాకర్, ఆశ కార్యకర్తలు ఇందిరమ్మ, వరలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది గంగాదేవి, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడవులను కాపాడుదాం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు, అటవీక ప్రాంతంలో ఉన్న ప్రజలు అడవులను అగ్నికి ఆహుతి కాకుండా కాపాడాలని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు కోరారు. సోమవారం పుట్టపర్తి గ్రామంలోని శ్రీ సాయి ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పర్యావరణం పై విద్యార్థుల బాధ్యత అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్నాయుడు మాట్లాడుతూ దేశంలోని జిల్లాలో జీవనాధారమైన సహజ అడవులను అగ్నికి ఆహుతి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. అనంతరం ప్రకృతిని కాపాడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ సంస్థ సభ్యులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' బహిరంగ సభను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట



సమావేశంలో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

కూటమి నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 10న అనంతపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కూటమి పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పివిఆర్ గ్రాండ్ నందు కదిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర , రాష్ట్ర శ్యాప్ చైర్మెన్ అమినేని రవి నాయుడు , రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కే.కే.చౌదరి, కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పివి పవన్ కుమార్ రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్, కూటమి నాయకులు మాజీ శాసనసభ్యులు ఎంఎస్ పార్థసారథి ,మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా, స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ సభ్యురాలు పర్వీన్ బాను, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : ఈనెల 10వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ సిక్స్, సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం చేద్దామని జనసేన మండల ప్రధాన కార్యదర్శి సతీష్ కొండబోయన, మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కూటమిని అఖండ మెజారిటీతో అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. నాడు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలోనే నెరవేర్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను 10 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలో నిర్వహిస్తోందన్నారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ధర్మవరం రూరల్ : ఈ నెల 10వ తేదీన అనంతపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తున్న సందర్భంగా అనంతపురంలో మొట్టమొదటిసారిగా ఇంత భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన నాయకులు పట్టణ నాయకులు డిష్ రాజు, కోటిరెడ్డి రాజారెడ్డి, పూల రవి, జయరాం రెడ్డి,సరితాల బాషా, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


మొక్కజొన్న పంట పరిశీలన

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోని పోతుల కుంట గ్రామ సమీపంలోనే పొలాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను కలెక్టర్ టీఎస్ చేతన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా ఎంత మోతాదులో వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. వరి పంట కంటే తక్కువ నీటితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని వారికి ఆయన సూచించారు. అలాగే గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రైతు సేవా కేంద్రంలో యూరియా స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలాంజినేయులు వ్యవసాయ అధికారి సతీష్ బాబు, మాజీ సర్పంచి రమేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లస్థలాలివ్వాలి

ప్రజాశక్తి - తనకల్లు



ధర్నాలో పాల్గొన్న నాయకులు, పేదలు

అర్హులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిఐటియు, రైతు సంఘం, ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. పేదలకు ఇంటి స్థలాల కోసం గత ఐదు సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. తనకల్లు మండల పరిధి లో ఉన్న సర్వే నంబర్ 793లో గత ఐదు సంవత్సరాల నుంచి పేదల గుడిసెలు వేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం ఏపీ రైతు సంఘం సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి. రమణ, ఎస్వి రమణ, రైతు సంఘం మండల కార్యదర్శి ప్రభాకర్ నాయక్, సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, వ్యవసాయ కార్మిక సంఘం శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం శ్రీనివాసులు, రామాంజులు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా వేదిక

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్



సమస్యను విన్నవిస్తున్న బాధితులు

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో డీఎస్పీ మాట్లాడారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సి ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి ప్రాంతంలో క్రీడలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కదిరి అర్బన్



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెబుతున్న ప్రతినిధులు

కదిరి ప్రాంతంలోని విద్యార్థుల క్రీడా అభివృద్ధికి స్థానికఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హామీ ఇచ్చినట్లు శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. సత్యసాయి జిల్లా డిఎస్‌డిఒ ప్రభు ఆధ్వర్యంలో విద్యార్థులు, కోచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి అవసరమైన సదుపాయాలు, స్పోర్ట్స్ కోచింగ్, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై విస్తృత చర్చ జరిగింది. క్రీడల ద్వారా విద్యార్థులు శారీరకంగా బలంగా, మానసికంగా ధైర్యంగా, సామాజికంగా బాధ్యత గల వ్యక్తులుగా తయారవుతారని ప్రముఖులు స్పష్టం చేశారు.క్రీడా రంగంలో కృషి చేస్తున్న కోచ్‌లు షేక్షావలి , ఇర్షాద్, శ్రీ సత్య సాయి జిల్లా హ్యాండ్ బాల్ కార్యదర్శి మహేష్ కోశాధికారి వంశీ, నిఖిత, సిరి,కిరణ్ పాటు వివిధ స్పోర్ట్స్ కోచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

కలెక్టర్ టిఎస్. చేతన్


సమస్యను కలెక్టర్‌కు విన్నవిస్తున్న వృద్ధుడు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 233 అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్‌డిఒ సువర్ణ, డిపిఒ సమత తదితరులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎక్కువగా భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు మంజూరు, పెన్షన్ల మంజూరు తదితర అంశాలపై అర్జీలు వచ్చాయన్నారు. అవన్నీ కూడా రెవిన్యూ పరిధిలో ఉంటాయని వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లాలో యూరియా, ఎరువుల కొరత లేదు : జిల్లాలో యూరియా, ఎరువుల కొరత లేదని కావలసినంత యూరియాతో పాటు ఇతర ఎరువులున్నాయని కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. యూరియా లభ్యత ఇతర ఎరువుల వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ వర్షాలు సమృద్ధిగా వచ్చాయన్నారు. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కలిపి సాధారణ కంటే 60.2 మిల్లీమీటర్లు అధిక వర్షపాతం నమోదయిందన్నారు. దీనివల్ల ఖరీఫ్ పంటల సాగు కొద్దిగా ఆలస్యం అయినా రైతులు పంటల సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో వేరుశనగ 45 వేల హెక్టార్లు, మొక్కజొన్న 15 వేల హెక్టార్లు, అలాగే కందులు 16 వేల హెక్టార్లు, వరి నాలుగు వేల హెక్టార్లలో సాగు అయిందని వివరించారు. ఇప్పటివరకు జిల్లాకు 5500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని ప్రతిరోజు సగటున 145 నుండి 150 మెట్రిక్ టన్నులు సరఫరా అవుతుందనిఅన్నారు. యూరియా కొరత లేదు కాబట్టి రైతులు ముందు జాగ్రత్తగా ఎక్కువ కొనుగోలు చేయవలసిన పని లేదన్నారు. ఇంకా ప్రభుత్వ గిడ్డంగులలో 500 మెట్రిక్ టన్నులు, క్షేత్రస్థాయిలో 280 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 300 మెట్రిక్ టన్నులు కలిపి జిల్లా మొత్తం 800 వందల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందన్నారు. అక్రమంగా యూరియా విక్రయించిన, తరలించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు ఈ పంట నమోదును ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

సకాలంలో రోగులకు సేవలు అందించండి : ఫోన్ కాల్ అందగానే ఆలస్యం చేయకుండా రోగులకు సేవలు అందించి విలువైన ప్రాణాలను కాపాడాలని టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లో అత్యాధునికమైన 108 అంబులెన్స్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 108 వాహనం లోకి వెళ్లి అందులో ఉన్న పరికరాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 108 వాహనాలు 33 ఉన్నాయని వీటి ద్వారా ప్రజలకు అత్యవసర సేవలను అందిస్తున్నారన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం : పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని పోషకాహార లోపంపై ప్రజలలో అవగాహన పెంచాలని కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవం 2025 పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, ఇంచార్జ్ డిఆర్‌ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డిపిఒ సమత, డిసిటిఒ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు

కదిరి టౌన్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్న కదిరి పట్టణ బాలుర కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రమౌళికి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఆయన సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కందికుంట చంద్రమౌళిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఛైర్మన్ కెకె. చౌదరి, కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు


అవార్డు గ్రహీతతో ఎమ్మెల్యే, తదితరులు

రైతులకు పూర్తి స్థాయిలో యూరియా సరఫరా చేయాలి


సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఖరీఫ్ సీజన్లో పంట సాగుచేసిన రైతులకు పూర్తిస్థాయిలో యూరియాను అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కదిరి పట్టణంలోని రైతు మిత్ర ఎరువుల దుకాణం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అధికారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చాక రైతాంగ సమస్యలను తుంగలో తొక్కారన్నారు.ంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతుల సమస్యలకు వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించాలన్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. ఇదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో సిపిఐ నాయకులు రైతు సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి నళ్లజోడు పవన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, సిపిఐ సహాయ కార్యదర్శి అసన్, టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ, సహాయ కార్యదర్శి మధు నాయక్, మనోహర్, నాయకులు రమణ, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - చిలమత్తూరు

సమాజ అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు మార్గదర్శకత్వమే సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, ఇలాంటి ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నౌషాద్ అలీ (దేమకేతేపల్లి), సుబ్రహ్మణ్యం (అప్పనపల్లి), నంజప్ప (కొత్తచామలపల్లి) గిరిజమ్మను సన్మానించారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలీముల్లా, శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, రవికుమార్, సుందర్ రాజు, లక్ష్మీపతి, టిడిపి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, కోఆర్డినేటర్ రంగారెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యం అక్రమ రవాణాపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోని హోటళ్ల నిర్వాహకులకు రేషన్ బియ్యం అక్రమంగా విక్రయిస్తున్న స్టాక్ పాయింట్ లో సివిల్ సప్లై అకౌం టెంట్ కార్తీక్‌పై వెంటనే చర్యలు తీసు కోవాలని టిడిపి స్థానిక నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ షాబుద్దీన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన ఒక హోటల్ కు రేషన్ బియ్యం తరలిస్తూ అధికారులకు పట్టుబడిన స్టాక్ పాయింట్లో పనిచేసే కార్తీక్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, వార్డు మెంబర్ తిరుపల్లి దామోదర్, ఉత్తన్న నాయక్, శంకర్ నాయక్ తదితరులు కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల పరిధిలోని కొట్టాల గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతిచెందాడు. సోమవారం తెల్లవారుజామున లారీ డ్రైవర్ మాధవన్ (51) సత్య సాయి వాటర్ కుళాయి వద్ద నీటి కోసం ఆపి లారీ దిగాడు. ఆ సమయంలో ఏదో గుర్తు తెలియని వాహనం మాధవన్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జయరాం నాయక్ తెలిపారు.

పాముకాటుకు గురైన చిన్నారి మృతి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

పాముకాటుకు గురై మూడు రోజులుగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల చిన్నారి సోమవారం మృతి చెందింది. చిన్నారి తల్లిదండ్రులు తెలిపిన వివరాలు.. మండలంలోని బుడిమేపల్లి గ్రామానికి చెందిన హరిజన బడిగే మల్లికార్జున, మారెక్క దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. పెద్ద కుమార్తె అయిన హేమశ్రీ(6) గత శుక్రవారం పాము కాటుకు గురైంది. గుర్తించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు చిన్నారికి ఓ ప్రైవేట్ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. ఫలితం లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కళ్యాణదుర్గం ఆర్‌డిటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆరోగ్యం కుదుట పడకపోగా పరిస్థితి విషమించడంతో అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ 3 రోజులుగా చికిత్స పొందుతున్న చిన్నారి పరిస్థితి మరింత విషమించి సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రేకుల షెడ్డుపైకి దూసుకెళ్లిన లారీ..

తాడిపత్రి రూరల్ : ఓ లారీ హైవే పక్కన ఉన్న రేకుల షెడ్డు మీదకు దూసుకెళ్లిన ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం మండల పరిధిలోని బుగ్గ సమీపంలో నంద్యాల సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల - తాడిపత్రి ప్రధాన రహదారిపై తాడిపత్రి మండలం బుగ్గ సమీపంలో నంద్యాల జిల్లా సరిహద్దులో ఎన్‌హెచ్ 544.డి హైవే పనుల నిర్మాణం జరుగుతుండగా అక్కడ నిర్మిస్తున్న వంతెనకు హైవే అధికారులు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకున్నారు. అయితే సెక్యూరిటీ గార్డ్ విశ్రాంతి తీసుకోవడానికి అక్కడే ఓ రేకులషెడ్డును ఏర్పాటు చేసుకున్నారు. ఈనేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున నంద్యాల నుండి తాడిపత్రి వైపు వస్తున్న లారీ ప్రమాదవశాత్తు రేకుల షెడ్డుపైకి దూసుకెళ్లింది. దీంతో అందులో నిద్రిస్తున్న మస్తాన్ (50) అక్కడికక్కడే మృతిచెందాడు. మస్తాన్ తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

కేబుల్ వైరు చోరీ

పుట్లూరు : మండల పరిధిలోని కందికాపుల గ్రామంలోని అంకిరెడ్డిగారి వీరశేఖుడు పొలంలో కేబుల్ వైరు చోరీకి గురైంది. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని కడవకల్లు గ్రామానికి చెందిన రాఘవ కందికాపుల గ్రామ పొలంలో భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈనేపథ్యంలో గుర్తు తెలియని దుండుగులు ఆదివారం రాత్రి కేబుల్ వైరును చోరీ చేశారు. గమనించిన బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాడిపత్రి రూరల్ : జిల్లా ప్రాంతీయ నిఘ అధికారి వైబిపిటిఎ ప్రసాద్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో ఉన్న రేషన్ అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లె కాలనీలో సోమన్న గారి నాగార్జున ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 47.70 క్వింటాళ్ల (99 బస్తాలు) రేషన్ బియ్యం, 18 క్వింటాళ్ల పిడిఎస్ జొన్నలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ఐ నరేంద్ర భూపతి, సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్, వీఆర్వో కె.వెంకటస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో పాంచజన్య శ్రీనివాసులు

గురువులు మార్గదర్శకులు

ప్రజాశక్తి-హిందూపురం

సమాజంలో గురువులు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పి.ఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ డి.ఎస్ నందకుమార్ తదితరులు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి తరగతులు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల అధ్యక్షులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. అంకిత భావంతో పని చేసినప్పుడే విలువ పెరుగుతుందని, మనిషి ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ గుర్తుకు వచ్చేది పాఠశాల రోజులేనని చెప్పారు. పూర్వ విద్యార్థుల కలయిక అన్న వార్తలు చూస్తూ ఉంటాం. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని మరీ సన్మానిస్తుంటారని తెలిపారు. ఉపాధ్యాయులందరూ కష్టపడి పని చేసి విద్యార్థుల అభివృద్ధికి బంగారు బాటలు వేయాలని, మారుతున్న విద్యా ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని తద్వారా బోధన చేయాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం బోధన, బోధనేతర సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏడీ స్మిత, నందిత, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ నమూనాలు సమాజానికి ఉపయోగపడాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రయోగ నమూనాలు సమాజం కోసం ఉపయోగపడే విధంగా తయారు చేయించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప సూచించారు. సోమవారం స్థానిక చిన్మయ విద్యాలయంలో పెనుకొండ డివిజనల్ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ పై శిక్షణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను గైడ్ చేసి పంపించే ప్రాజెక్ట్ (ప్రయోగ నమూనా) వినూత్నంగా ఉండాలని సూచించారు. దీనికి తోడు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నమూనాలు, ఉన్నత పాఠశాల నుండి 5, ఇంటర్మీడియట్ నుండి 3 నమూనాలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, తనూజ్ కుమార్, మనోజ్ కుమార్, సచింద్ర, చిన్మయ విద్యాలయ కరస్పాండెంట్ భీమరాజ్, ప్రధానోపాధ్యాయురాలు సరళ, జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రియాజ్ తోపాటు డివిజన్ లోని గణిత, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు

మహిళలు చట్టాల పైన అవగాహన పెంపొందించుకోవాలని లీగల్ కౌన్సిలర్ బిందు, హసీనా తెలిపారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్, లీగల్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

'పురం' మున్సిపల్ కార్యాలయంపై ఏసిబి నిఘా...?



హిందూపురం మున్సిపల్ కార్యాలయం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ కార్యాలయంపై ఏసిబి అధికారుల నిఘా వేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే అధికారుల బృందం మురుగు కాలువల శుభ్రం (డిసీల్టేషన్) పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులపై విచారణ చేసినట్లు తెలుస్తోంది. కార్యాలయంలో జరిగిన సమగ్ర అభివృద్ధి పనులతో పాటు పురపాలక సంఘానికి చెందిన విలువైన స్థలాల కబ్జాలపై సమగ్ర విచారణ చేస్తే భారీ అవినీతి బయటపడే అవకాశాలు ఉన్నాయి.

హిందూపురం పురపాలక సంఘంలో గత మున్సిపల్ కమిషనర్లు ప్రమోద్ కుమార్, సంఘం శ్రీనివాసులు లతో పాటు జూనియర్ అకౌంటెంట్ మనోహర్ లు కలిసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆధారాలతో న్యాయవాది గోవిందరాజులు లోకాయుక్తలో గత నెల ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టిన లోకాయుక్త హిందూపురం పురపాలక సంఘంలో జరిగిన అవినీతిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని ఏసీబీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ కు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. గోవిందరాజులు చేసిన ఫిర్యాదులో హిందూపురం పురపాలక సంఘంలో నిధులు ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించకుండా, ప్రీ ఆడిట్ ఆమోదం లేకుండా కమిషనర్లు, అకౌంటెంట్ కలిసి తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్ల నుంచి 20 నుంచి 30 శాతం కమిషన్ తీసుకొని దాదాపు రెండు కోట్ల రూపాయల మేర చెక్కులను అందించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పురపాలక సంఘంలో పూడికతీత పనుల పేరుతో డివిజన్‌కు రూ. 20 లక్షలు కేటాయిస్తూ టెండర్లు పిలిచారు. ఈ పనులకు ఇద్దరు కాంట్రాక్టర్లు పోటీపడినప్పటికీ పుట్టపర్తి కి చెందిన కాంట్రాక్టర్ సత్యం ను భయభ్రాంతులకు గురిచేసి తప్పుకునే విధంగా చేశారన్న ఆరోపణలున్నాయి. కౌన్సిల్ ఆమోదం లేకుండా మరోసారి టెండర్లకు పిలిచి వైసీ ప్రభాకర్ అనే కాంట్రాక్టర్ కు నిబంధనలకు విరుద్ధంగా అంచనా మొత్తం కంటే 4.90 శాతంతో నాలుగు డివిజన్ లలో రూ. 80 లక్షల పనులు అప్పగించారు. పురపాలక సంఘంలో కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతున్నాయి. గతంలో కొట్నూరులో ప్రధాన కూడలి వద్ద సర్వే నంబర్ 259-1సి లో సుమారు 1. 8 ఎకరాల స్థలం కబ్జా చేసి షెడ్ల నిర్మాణం చేసుకున్నారు. ఇక బహిరంగ వేలంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులు అవినీతికి పాల్పడి హిందూపురం పురపాలక సంఘంలో దినసరి కూరగాయల మార్కెట్ సుంకం వసూలుకు సంబంధించి రూ. 58 లక్షలు ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయాన్ని గండి కొట్టి ఆర్థిక నష్టం చేశారు. వీటిపై పత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్ లతో పాటు అన్ని ఆధారాలతో న్యాయవాది గోవిందరాజులు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై అవినీతి నిరోధక చట్టం 1988 క్రింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గోవిందరాజులు కోరినట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టిన లోకయుక్త పురపాలక సంఘంలో జరిగిన కుంభకోణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని లోకయుక్త ఏసీబీ డైరెక్టర్ జనరల్ కు ఉత్తర్వులను జారీ చేసింది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అధికారులకు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. మురుగు కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించు పనులు (డిసిల్టేషన్), ఇతర అభివృద్ధి పనుల పైన ఏసీబీ అధికారులు విచారణ చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏసీబీ అధికారులు సమగ్రంగా దర్యాప్తు జరిపితే కాంట్రాక్టర్ అధికారులకు ముడుపులు ఇచ్చి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కుంభకోణం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి పేట వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ రూ.2,01,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. ఆలయంలో శాశ్వత సభ్యత్వం కోసం ఈ విరాళం అందించినట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దేవాలయ పురోభివృద్ధికి వితరణ చేయడం పట్ల కమిటీ ప్రతినిధులు భగీరథ నవీన్‌కు కతజ్ఞతలు తెలిపారు.


విరాళం అందిస్తున్న దృశ్యం

ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో విఫలం


విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య, శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్సీ, ఎస్టీ డివిఎంసి. సబ్ డివిజనల్ డివిఎంసి సభ్యులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, దళిత, గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల కోసం మాత్రమే ప్రతి నెల రెండుసార్లు స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించాలని విన్నవించారు. అలాగే పుట్టపర్తిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం కొరకు 2 ఎకరాలు స్థలం కేటాయించి, వెంటనే భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి తండాలో గిరిజన పిల్లల కోసం డిజిటల్ లైబ్రరీ కట్టాలని అప్పట్లో ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. అయితే కొందరు అక్రమదారులు ఆ స్థలాన్ని కబ్జా చేసి, మ్యానువల్ గా నకిలీ పట్టాలు పొంది అక్రమంగా భవన నిర్మాణం చేపట్టడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన కూడా ఆ భవనాన్ని కూల్చివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కదిరి మండలంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తిని సంవత్సరం క్రితం అతి దారుణంగా హత్య చేశారనిఅయితే ఇప్పటివరకు అతని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం అందలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు కృష్ణమూర్తి, రాంప్రసాద్ నాయక్, పైపల్లి గంగాద్రి, రామాంజినప్పు, ఉమాశంకర్, నాగేంద్ర, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

పింఛను ఇప్పించండి సారూ..!

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

తమ కుమారుడికి పింఛను ఇప్పించాలని పుట్టుకతోనే వికలాంగుడైన ఓ యువకుని తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. బుక్కపట్నం మండలం, మదిరే బైలు తండాకు చెందిన శంకర్ నాయక్, సరస్వతి బాయి మాట్లాడుతూ తమ బిడ్డ వేణు నాయక్‌కు ప్రస్తుతం 13 సంవత్సరాలని చెప్పారు. వేణునాయక్ పుట్టుకతోనే 100 శాతం వికలాత్వమున్న అధికారులు 70 శాతమే వికలాత్వం ఉందని చూపి 6వేల రూపాయలు మాత్రమే పింఛన్ అందిస్తున్నారన్నారు. అయితే తమకు మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని వీరిని పోషించాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు. వేణు నాయక్ పోషణ కోసం 15వేల రూపాయల పింఛను వచ్చేలా చూడాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.


వికలాంగుడైన తన కుమారుడిని చూపుతున్న బాధితులు

ప్రజా సమస్యలు పట్టవా..?

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం చేపట్టిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు అధికారులు గైర్హాజరు అవుతున్నారు. వీరికి ప్రజాసమస్యలు పట్టవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 28 శాఖల అధికారులు ప్రతి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు 15 శాఖలకు మించి అధికారులు హాజరు కాలేదు. ఈ సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక కార్యక్రమానికి రెవిన్యూ అధికారి అందుబాటులో ఉన్నారు. పంచాయతీరాజ్, మండల పరిషత్ అధికారి, గృహ నిర్మాణ శాఖ ఇద్దరు, డి ఆర్ డి ఏ ఏపిఎం, మండల సర్వేయర్, రెండవ పోలీస్ స్టేషన్ అధికారి, సిరికల్చర్ శాఖ, ఉద్యాన వన శాఖ, వ్యవసాయ శాఖ సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ, ఉపాధి హామీ పథకం శాఖల అధికారులు మాత్రమే గ్రీవెన్స్ కు హాజరై, సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. మిగిలిన శాఖ అధికారులు ఏ ఒక్కరు కూడా గ్రీవెన్స్ అంటే తమకు లెక్క లేదు అన్నట్టు వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్దామని వస్తే కార్యాలయంలో ఏ ఒక్కరు ఉండక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హాజరు కాని అధికారులతో పాటు సంతకాలు పెట్టి వెళ్లి పోతున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'అసెంబ్లీకి రా.. ప్రతి అంశంపై చర్చిద్దాం'..

మాజీ సిఎం జగన్‌కు మంత్రి సవిత సవాల్



నిలిచిన వైద్య కళాశాల నిర్మాణాలను పరిశీలిస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్రంలో గత టిడిపి ప్రభుత్వాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జగన్ హయాంలో వైద్య, ఆరోగ్య ప్రమాణాలను దిగజార్చారని మండిపడ్డారు. యూరియా, ఉల్లి, వైద్య కళాశాలలు.. ఇలా ఏ అంశంపైనైనా జగన్‌కు కావాల్సినంత సమయం ఇస్తామని, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీకి రాకుండా తన నీలి మీడియాలో తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆమె చీఫ్ విప్ జివి.ఆంజనేయులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం చంద్రబాబు పాలనలోనే రాష్ట్రంలో వైద్య విద్యకు పెద్దపీట పడిందని, ప్రజారోగ్య రక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయిదేళ్ల వైసిపి పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ ప్రభుత్వం రూపాయి కూడా వినియోగించలేదని, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేదన్నారు. రూ. 8,480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలు పెడుతున్నానంటూ 2020లో జగన్ డబ్బా కొట్టారని ఎద్దేవా చేశారు. నాబార్డు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 2,125 వేల కోట్ల నిధులను మాత్రమే 5 మెడికల్ కాలేజీలకు ఖర్చు చేశారన్నారు. 5 భవన నిర్మాణాలకు రూ. 674 కోట్లు బకాయిలు పెట్టారన్నారన్నారు. కేవలం ప్రచార యావతో అసంపూర్తిగా ఉన్న 5 కాలేజీలను ప్రారంభించేశారన్నారు. అరకొర వసతులు, ఫ్యాకల్టీని పూర్తి స్థాయిలో నియమించకుండానే తరగతులు మొదలెట్టేశారన్నారు. మిగిలిన కాలేజీల నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం పది మెడికల్ కాలేజీలను పీపీపీ మోడళ్లలో నిర్మించాలని నిర్ణయించిందని, దీనిపై జగన్ తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు.

త్వరలో యూనివర్శల్ హెల్త్ పాలసీ

'అందరికీ ఆరోగ్యం' అనే సంకల్పంతో సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నార న్నారు. యూనివర్శల్ హెల్త్ పాలసీ తీసుకొస్తున్నారని, ఈ పాలసీ ద్వారా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరగనుందని వెల్లడించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకూ వైద్య సేవలు అందించేలా ఈ పాలసీని రూపొందిస్తున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రజారోగ్యం దిగజారిపోయిందని మండిపడ్డారు. 2014-19 మధ్య కాలంలో నీతి అయోగ్ ర్యాంకింగ్‌లో వైద్య ప్రమాణాల్లో ఎపి 4వ స్థానంలో నిలిచిందని, జగన్ పాలనలో పదో స్థానానికి పడిపోయిందన్నారు. ఆరోగ్యశ్రీకి రూ. 3,500 కోట్లు బకాయిలు పెట్టగా కూటమి అధికారంలోకి రాగానే రూ. 1900 కోట్ల బకాయిలు చెల్లించిందన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వైద్య విద్యను దూరం చేశారన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించాలి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

రైతులు సాగు చేసిన పంటలకు రసాయన ఎరువులు తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఏవో ఆధ్వర్యంలో రసాయన ఎరువుల వినియోగంపై రూపొందించిన పోస్టర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల ఎక్కువగా వాడి పండించిన పంట ఉత్పత్తులు తీసుకున్న వారి ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే మానవ మనుగడ శ్రేయస్కరంగా ఉంటుందని వివరించారు. అలాగే వరి, పత్తి, తదితర పంటలకు ఎంత మోతాదులో యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు వాడాలో వివరించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-రాయదుర్గం

హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖవ్యాధులు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై సోమవారం పట్టణం లోని విద్యారణ్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంధ సంస్థ, ప్రాంతీయ ఆసుపత్రి ఐసిటిసి విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎపి సాక్స్, ఐఈసి పోస్టర్లు పంపిణీ చేశారు. సదస్సులో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, ప్రిన్సిపల్ హనుమంత, మాస్ ఎడ్యుకేషన్ ఔట్రీచ్ వర్కర్స్ సుధ, మంగళమ్మ, పీర్ ఎడ్యుకేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-గుడిబండ

పంటల సాగులో ఎరువుల వాడకంపై సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని ఉద్యోగులు తమ పరిధిలో ఉన్న రైతులందరికీ పంటల వారీగా రసాయనిక ఎరువులు, యూరియా వాడకంపై అవగాహన కల్పించారన్నారు. పంటలకు యూరియా వాడకం తగ్గించి నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మోతాదులోనే పంటల వారీగా ఎరువులను వినియోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మండలంలోని చిగుతుర్పి గ్రామంలో వీధి వీధి తిరిగి ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో వీరనరేష్, రైతు సేవా కేంద్రం అధికారి నాగేష్, ఆయా గ్రామాల్లో ఆర్ఎస్‌కె ఉద్యోగులు పాల్గొన్నారు.

కంపోస్టుయార్డులో చెత్తలేకుండా చేస్తాం : మంత్రి నారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని కంపోస్టుయార్డులో పేరుకుపోయిన చెత్తను రానున్న అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా లేకుండా చేస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. అనంతపురం నగరంలోని కంపోస్ట్‌యార్డులో చెత్త బయో మైనింగ్ పనులను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కార్పొరేషన్ అధికారులతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ పర్యవేక్షణలో సాగుతున్న కంపోస్ట్ యార్డ్ బయో మైనింగ్ పనుల ప్రగతిని వాకబు చేశారు. బయోమోనింగ్ వ్యర్థాలను నగరంలోని పాతూరుకు తాగునీటిని సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నిల్వ చేయటంపై ఇటీవల పాలకవర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో వేగవంతంగా జరుగుతున్న బయోమైనింగ్ ప్రక్రియ పనులను మంత్రి నారాయణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా బయో మైనింగ్ చేసిన వ్యర్థాలను ఎక్కడ పడేస్తున్నారన్న విషయం మంత్రి పర్యటనలో చర్చకు రాకుండా అటు మున్సిపల్ కార్పొరేషన్, ఇటు పబ్లిక్ హెల్త్ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి అప్రతిష్టపాలయ్యారన్నారు.



అనంతపురంలో డంప్ యార్డ్‌ను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

రాష్ట్రంలో 85లక్షల టన్నుల చెత్తను బయోమైనింగ్ చేయకుండా అలానే వదిలేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేశామన్నారు. ప్రస్తుతం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కంపోస్ట్ యార్డులో చెత్త బయో మైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి కంపోస్ట్ యార్డులో చెత్తాచెదారాలు లేకుండా చేస్తామన్నారు. కంపోస్ట్ యార్డు స్థానంలో ఒక అద్భుతమైన పార్క్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి రూ.10 లక్షల కోట్లు అప్పులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని మంత్రి పునరుద్ఘాటించారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-సోమందేపల్లి

వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం స్థానిక వినాయకనగర్ వాసులు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, మండల నాయకులు పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, మాజీ ఎంపిటిసి కిష్టప్పకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలనీలోని చేతిపంపు మరమ్మతులకు గురవడంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కాలనీలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని మంత్రి సవిత దృష్టికి తీసుకువెళ్లి వినాయక్ నగర్‌లో చేతి పంపునకు మోటార్ ఏర్పాటు చేస్తామని, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీలర్ తూముకుంట బాలు, టిడిపి నాయ కులు శివ, మహమ్మద్, కాలనీవాసులు సీతారాం, వెంకటరమణ, శీనప్ప, చలపతి, గుర్రం శీను, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో యూరియా పంపిణీ

లేపాక్షి : మండలంలోని కల్లూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో సోమవారం వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు. పంపిణీ ప్రక్రియను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ పర్యవేక్షించారు. సచివాలయానికి 140 బ్యాగులు రావడంతో రైతుకి ఒక బ్యాగు చొప్పున పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీలత తెలిపారు. అంతకు ముందు రైతులు ఒక బ్యాగు చొప్పున ఇస్తే ఏమాత్రం సరిపోవని రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని సర్ది చెప్పడంతో రైతులు యూరియా తీసుకుని వెళ్లారు. రైతు లక్ష్మప్ప సాగు చేసిన మొక్కజొన్న పంటను ఆర్డీవో పరిశీలించి పంట నమోదు, యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. పంట పెరుగుదల, అధిక దిగుబడి కోసం నానో యూరియా వాడాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది విజయ్, రైతులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణ తగదు

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు


ప్రజాశక్తి-రాయదుర్గం



సమావేశంలో మాట్లాడుతున్న చిందనూరు నాగరాజు

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిన ప్రైవేటీకరణ చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం తగదని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇన్‌ఛార్జి చిందనూరు నాగరాజు తెలిపారు. పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా తో మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ సంస్థలు, పథకాలను ప్రైవేటీకరణ వైపు మళ్లించేందుకు మొగ్గు చూపుతారని విమర్శించారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వల్ల మంత్రి నారాయణ లాంటి వారు బాగుపడతారే కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసం హరించు కోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి దారుణంగా ఉందని, అవసరమైనంత మంది వైద్యులు, సిబ్బంది లేక రోగులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సత్యకుమార్ వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ స్థానిక పరిస్థితులను చక్కదిద్దకపోవడం విచారకరం అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రాయదుర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పోస్టులు భర్తీ చేసి వైద్య సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. లేనిచో బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నియోజక వర్గ బీఎస్పీ ఇన్‌ఛార్జి నాగరాజు, కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కార్యదర్శి రాజు, గంగాధర్, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షను అరికట్టాలని వినతి



తహశీల్దార్ మారుతికి వినతి పత్రం ఇస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని వానవోలు గ్రామంలో కుల వివక్షను అరికట్టాలని కోరుతూ సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ మారుతికి వినతి పత్రం ఇచ్చారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, కార్యదర్శి ఎంవి.రమణ మాట్లాడుతూ వాన వోలులో సివిల్ రైట్స్ డే నిర్వహించగా ఎస్పీ వి.రత్న హాజరై దళిత చట్టాలపై అవగాహన కల్పించారన్నారు. అయినా వానవోలులో ఈ చట్టాలేవీ పని చేయడం లేదన్నారు. బార్బర్ షాపులు, హోటళ్లలో ప్రవేశానికి నిరాకరించడం, ఏ పనికీ పిలవకూడదని తీర్మానించి గ్రామంలో ప్రచారం చేసి దళితులను అవమానపరుస్తున్నారని తెలిపారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి, ఆలయ ప్రవేశం నిషేధించడం అమలు చేస్తున్నారన్నారు. స్వయంగా ఎస్పీ గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి అవగాహన కల్పించినా గ్రామంలో చట్టాలు వర్తించకపోవడం దుర్మార్గమన్నారు. దళితులందరూ ఏకమై కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రామాంజనేయులు, రవి, హక్కులప్ప, నరసిం హులు, జయరాములు, నాగరాజు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక మారెమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన టిడిపి మండల కార్యాలయాన్ని సోమవారం మంత్రి సవిత ప్రారంభించారు. ముందుగా ఆమె పార్టీ కార్యాలయ ఆవరణలో టిడిపి జెండాను ఆవిష్క రించారు. అనంతరం అనంతపురంలో ఈ నెల 10వ తేదీ నిర్వహించే 'సూపర్ సిక్స్-సూపర్‌హిట్' సభకు జనసమీకరణపై ప్రభుత్వ చీఫ్ విప్ జివి.ఆంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు, మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజుతో కలిసి మండల వ్యాప్తంగా కూటమి శ్రేణులతో సమీక్షించారు. బహిరంగ సభకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కూటమి ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు హాజరవుతారన్నారు. కావున మండలం నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచేసి భారీగా తరలించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నరహరి, మాధవనాయుడు, చిన్నప్పయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రామకృష్ణ, చిన్నప్పయ్య, చంద్రమౌళి, వెంకటరామిరెడ్డి, వీరాంజి, పవన్, రామచంద్రప్ప, కంబాలపల్లి సర్పంచి మంజు, టైలర్ ఆంజనేయులు, నరసింహులు, బాషా, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు....

ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తు, సమస్యలను వెలికితీసి సమాజాభివృద్ధికి పాటు పడుతు దినదినాభివృద్ధి చెందుతూ అక్షరమే ఆయుధంగా ప్రతి అక్షరం ప్రజలకోసం అనే నినాదంతో అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందుతూ రైతులు, కార్మికుల ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ, 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి విలేకరులకు, ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు...

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం 45వ వార్షికోత్సవం

ప్రజాశక్తి అభిమానులు గుంతకల్లు



ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వాస్తవాలను వెలుగులోకి తెస్తూ.. ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా "ప్రజాశక్తి" దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..



చంద్రగిరి రాధ యాదవ్

వైయస్సార్‌సీపీ సీనియర్ మహిళా నాయకురాలు,
సూరసింగనపల్లి, గుత్తి, అనంతపురం జిల్లా

MADARSA E DARUL ULOOM FAIZUL ISLAM, WADGOOR ROAD, GOOTY.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...



Shaik Maulana Abdul Haq,
Madarsa Chairman, Gooty.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్-గుత్తి

- తడిచేతులతో విద్యుత్తు స్విచ్చులను తాకరాదు.
- విద్యుత్తు స్థంబాలు, ట్రాన్స్‌ఫారంలను అధికారులు, సిబ్బంది మాత్రమే మరమ్మతులు చేయాలి.
- వినియోగదారుల ఫిర్యాదుల కొరకు టోల్‌ఫ్రీ నెం. 1912ను సంప్రదించండి.
- APSPDCL మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్ ద్వారా సులభ రీతిలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు.
- విద్యుత్ ఆదా, లో ఓల్టేజ్ సమస్యలు అధికమించడానికి ISI మీటర్లు, లైట్లు, స్విచ్చులు వాడాలి.



ఎస్.పద్మనాభ పిళ్లై గారు
B.Tech., M.B.A
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గుత్తి డివిజన్,
ఏపీ ఎస్పీడీసీఎల్.

పీఎం సూర్యఘర్ పథకం ద్వారా మీ సోలార్ విద్యుత్ మీరే ఉత్పత్తి చేసుకోని.. మీరే వినియోగించుకోండి..! తద్వారా విద్యుత్ ఆదా అవుతుంది.

విద్యుత్తును ఆదా చేయండి..! భవిష్యత్తును కాపాడండి...!

నిజాన్ని నిర్భయంగా రాస్తూ.. ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాసూ.. దినదినాభివృద్ధి చెందుతూ 45వ వసంతోకి అడుగుపెడుతున్న "ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వ శుభాకాంక్షలు..

APSPDCL శాఖ సిబ్బంది, గుత్తి



శ్రీ వినోద్ కుమార్ గారు
జిల్లా కలెక్టర్

శ్రీ ఏ.బీ.వీ.ఎస్ శ్రీనివాస్ గారు
ఆర్డీవో, గుంతకల్లు

శ్రీమతి ఎస్.రమాదేవి గారు
తహశిల్దార్, గుంతకల్లు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తెస్తూ... వారధిగా పనిచేస్తున్న ప్రజల పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు.

మీ...

కార్యాలయ సిబ్బంది, గుంతకల్లు